0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 262 విశాఖపట్నం, 04 ఆగస్టు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మన్యం బంద్ - మూతపడ్డ సంతలు

అల్లూరి: ఆదివాసీలు రోడ్డెక్కారు.. గళం విప్పారు. హక్కుల కోసం ఏజెన్సీ బందుకు పిలుపునిచ్చారు. దీంతో జన జీవనం స్తంభించిపోయింది. జోరున కురుస్తున్న వర్షంలోనూ ఆందోళనలో కొనసాగుతున్నాయి. అల్లూరి జిల్లాలో గిరిజన సంఘాల బంద్ కొనసాగుతుంది. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట గిరిజన సంఘాల ఆందోళన చేపట్టాయి. దీంతో డిపో కే పరిమితమయ్యాయి బస్సులు. దుకాణాలు మూతపడ్డాయి. బందు నేపథ్యంలో పోలీసులు మోహరించారు. మణిపూర్ ఆదివాసీలపై హింసకాండ ఆపాలని, నూతన అటవీ సంరక్షణ చట్టం రద్దు చేయాలని, జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని, బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్చిద్దంటూ డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నారు. వర్షంలోనూ ఆందోళనలు కొనసాగు తున్నాయి. అటు అరకు లోయ లోను బంద్ ఎఫెక్ట్ కనిపిస్తుంది. ఏజెన్సీకి పర్యాటకులు ఎవరు ఈరోజు రావద్దని గిరిజన సంఘాల్లో విజ్ఞప్తి చేశాయి. ఆర్టీసీ బస్సులు తిప్పవద్దని డిపో మేనేజర్లకు కూడా వినతిపత్రాలు ఇచ్చాయి గిరిజన సంఘాలు. ఈ నేపథ్యంలో పర్యాటక ప్రాంతాలు కూడా మూతపడ్డాయి. బొర్రా గుహలు, పద్మాపురం గార్డెన్స్, గిరిజన మ్యూజియం లాంటి సందర్శన స్థలాలు తెరుచుకోలేదు. బందు పిలుపు నేపథ్యంలో ప్రత్యేక (మిగతా 2లో)

ఏపీలోని నిరుద్యోగులకు శుభవార్త : సీఎం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు సీఎం జగన్ శుభవార్త చెప్పారు. భారీగా ఉద్యోగాల భర్తీకి సీఎం జగన్ ఆమోదముద్ర వేశారు. యూనివర్సిటీలు, రాజీవ్ ట్రిపుల్ ఐటీల్లో లెక్చరర్ల నియామకాలపై సమీక్ష చేసిన సీఎం.. కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 3295 పోస్టుల ను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యూనివర్సిటీల్లో పూర్తి స్థాయిలో రెగ్యులర్ సిబ్బంది నియామకాలు చేయాలని సీఎం ఆదేశించారు. యూనివర్సిటీల్లో 2635 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. రాజీవ్ ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం జగన్ అనుమతించారు. ఏటిలో లెక్చరర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం సూచించారు. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు ఇంటర్వ్యూలో వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయించారు. యూనివర్సిటీల్లో క్వాలిటీ

ఎడ్యుకేషన్ ఉండాలంటే పూర్తిస్థాయిలో ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ ఇదే

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ద్వారా మొత్తం ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టుల భర్తీకి ఆగష్టు 23 న నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఒకేసారి 3295 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. (మిగతా 2లో)

మెడికల్ హబ్‌గా తిరుపతి : వైవి.సుబ్బారెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు టీటీడీ తిరుపతిని మెడికల్ హబ్‌గా తయారు చేస్తాందని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. స్విమ్స్‌లో రూ.1.95 కోట్లతో నిర్మించిన రోగుల సహాయకుల వసతి భవనాన్ని గురువారం సాయంత్రం ఆయన వైవి.ధర్మారెడ్డితో (మిగతా 2లో)

ఆర్5జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే

ఇళ్ల నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు

అమరావతి ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం. వెంటనే ఇళ్ల నిర్మాణం నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై జస్టిస్ దీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరితో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. ఆర్-5 జోన్‌లో జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఇళ్ల పట్టాలను అందజేసింది ఏపీ ప్రభుత్వం. (మిగతా 2లో)

శతశాతం సమస్యల పరిష్కార దిశగా "జగనన్న సురక్ష" కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం లో పలు కారణాలు చేత సంక్షేమం అందని అర్హులకు జగనన్న సురక్ష కార్యక్రమం కొండంత అండగా నిలిచి లబ్ధి చేకూర్చిందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం భీమిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

జగనన్న సురక్ష మగింపు కార్యక్రమం ను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష అనే కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు ప్రజలకు ఏదైతే వాగ్దానాలు కేవలం రెండు పేజీల ద్వారా తెలియపరచి.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 99% హామీలను కులాలు చూడకుండా, మతాలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా ఆఖరికి పార్టీలు కూడా చూడకుండా లంచాలకు తావు లేకుండా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే చెందిందని పేర్కొన్నారు . మిగిలినవి సమస్యలు కూడా పరిశీలించి పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో వాలంటీర్లు వాటిని నమోదు చేసుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్ల వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుంది అన్నారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిమిత్త పాలన ఆలోచన విధానం లో ఎటువంటి రుసుము లేకుండా పూర్తి ఉచితంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాటు హర్షించదగ్గ విషయం అని, దీని వలన ప్రతి ఒక్కరికీ నేరుగా అక్కడి కక్కడే సత్వర పరిష్కారం జరుగిందని,కొన్ని సందర్భాలలో సర్వర్ స్లోగా ఉన్న కారణంగా ఆలస్యమైనా సరే ఎవరూ ఎలాంటి అపోహలకు గురికావాల్సిన పని లేకుండా వారికి కూడా త్వరితగతిన అందజేయడం జరిగిందన్నారు . ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత వాలంటీర్ల ద్వారా వాటిని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించడం కూడా జరిగిందన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గారి ఆలోచన హర్షించదగినది అని జగన్మోహన్ రెడ్డి (మిగతా 2లో)

దృష్టిసమస్య ఉన్న విద్యార్థులకు పాఠ్యప్రణాళిక పుస్తకావిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు, విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం.వి.ఎన్.ఎస్ ప్రకాష రావులు సంయుక్తంగా రచించిన 'కరికులం ఫర్ విజువల్లీ చాలెంజ్డ్ పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.నమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అడ్జ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, డాక్టర్ ప్రవీణ దేవి తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి పుస్తక రచయితలను అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపయుక్తంగా పాఠ్యప్రణాళిక రచన చేయడం మంచి (మిగతా 2లో)

కె.జి.హెచ్‌లో వైద్య సేవలు సంతృప్తికరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వైద్యం కోసం వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు సంతృప్తికరం గా ఉన్నాయని ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి. శంకరరావు అన్నారు. మన్యం జిల్లా కురుపాం నుండి ప్రస్తుతం కె.జి.హెచ్ లో చికిత్స పొందుతున్న మాజి శాసన సభ్యులు జయరాజు ను పరామర్శించేందుకు గురువారం ఉదయం ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి. శంకరరావు వచ్చారు. రాజేంద్ర ప్రసాద్ వార్డులో చికిత్స పొందుతున్న మాజి శాసన సభ్యులు జయరాజు ను పరామర్శించి, అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అతనికి అందుతున్న మెరుగైన వైద్య సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. అనంతరం కె.జి.హెచ్ లో ఉన్న ఎస్.టి సెల్ సందర్శించి రిజిష్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో వైద్య సేవలు ఇదే రీతిలో కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఎస్.టి , ఎస్.సి లకు అందించే వైద్య సేవల విషయంలో మాజి శాసన సభ్యులు జయరాజు సూచనలు కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విదంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ట్రైబుల్ సెల్ ద్వారా అంబులెన్స్ సదుపాయాల (మిగతా 2లో)

జగన్ 'పాదయాత్ర' హామీ అమలైందా?

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లాలో చెరకు ఎక్కువగా పండిస్తారు. చెరకు పంట ద్వారా ఆర్థికంగా స్థిరపడిన గ్రామాల్లో మునగపాక ఒకటి. ఇక్కడ చెరకు గానుగలు కూడా ఎక్కువ. ఒకప్పుడు మునగపాకలోకి వెళ్లగానే ప్రతి ఇంటి నుంచి బెల్లం ఘుమఘుమలు వచ్చేవి. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది.

చెరకు రైతు ఎటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నాడో చెప్పడానికి మా ఊరే మంచి ఉదాహరణ. మా గ్రామం మునగపాక. ఒకప్పుడు చెరకు రైతులకు, బెల్లం గానుగలకు బాగా ప్రసిద్ధి.

గిట్టుబాటు కాక ఐదేళ్లుగా క్రమంగా బెల్లం తయారీ నుంచి రైతులు తప్పుకుంటున్నారు. ఒకప్పుడు 1,650 ఎకరాల్లో సాగైన చెరకు, ఇప్పుడు

చెరకు రైతులు ఏమంటున్నారు

350 ఎకరాలకు పడిపోయింది.

రైతులు నష్టాలు భరించలేక చెరకు మీద ఆసక్తి చూపడం లేదు. గానుగలు కూడా 140 నుంచి 25కు పడిపోయాయి" అని మునగపాక చెరకు రైతు గణేష్ బీబీసీతో చెప్పారు.

చెరకు రైతులకు, చెరకు పంటకు పేరు పొందిన మునగపాకలోనే ఇలా ఉందంటే, మిగతా గ్రామాల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.

ఆర్థిక పరిస్థితుల వల్ల గణేష్ కూడా బెల్లం గానుగ నిర్వహణ నుంచి తప్పుకున్నారు.

గిట్టుబాటు ధర లేక రైతులు చెరకు పంటపై ఆసక్తి చూపడం లేదు. బెల్లం తయారీ కూడా పెద్దగా జరగడం లేదు.

దీంతో దేశంలోనే బెల్లం విక్రయాల్లో రెండో అతి పెద్దదైన అనకాపల్లి బెల్లం మార్కెట్ కళ తప్పింది. ఇక్కడ ఏటా అమ్మకాలు తగ్గిపోతున్నాయి. గత ఆరేళ్లలో రూ.100 కోట్ల వరకు తగ్గాయి.

2016-17 సంవత్సరంలో రూ.147 కోట్ల విలువైన అమ్మకాలు నమోదవ్వగా, 2022-23లో ఇవి రూ.47.51 కోట్లకు పడిపోయాయి.

పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీ ఏమిటి?

గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని చెరకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బెల్లానికి గిట్టుబాటు ధరపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2018లో (మిగతా 2లో)

ఒక రోజు ఫుడ్ డెలివరీ బాయ్‌గా టెక్ ఉద్యోగి

డెలివరీ ఏజెంట్ల పని సులభతరం చేయటానికి డ్రోన్ సాయంతో ఫుడ్ డెలివరీలను ప్రారంభించాలని చాలా కాలం నుంచి మార్కెట్లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీన్ని ఇప్పటివరకు ఏ సంస్థ ప్రారంభించలేదు. దీంతో డ్రోన్ డెలివరీని నిజం చేయాలనుకున్నాడు ఓ టెక్ ఉద్యోగి. దీనికోసం సొంతంగా డ్రోన్ తయారు చేశాడు. దాన్ని టెస్టింగ్ చేయటంలో భాగంగా ఒక రోజు జొమాటో డెలివరీ బాయ్‌గా మారాడు.

ట్రాఫిక్ సమస్యలున్నా, ఎటువంటి వాతావరణ పరిస్థితులోన్నైనా కష్టమర్ ఇంటిని గుర్తించి సమయానికి పార్సల్ అందిస్తుంటారు డెలివరీ ఏజెంట్లు. డెలివరీలు అందించటం కోసం ఏజెంట్లు పడే కష్టం చూసి ఓ ఆలోచన తట్టింది. వీరు చేస్తున్న పనికి డ్రోన్ తోడైతే బాగుంటుందనిపించింది. దీని కోసం ఒక రోజంతా కష్ట పడి తానే స్వయంగా డ్రోన్‌ను తయారు చేశాడు. అందులోనే కస్టమర్ల వద్ద పార్సలను వదిలేసే విధంగా ఉండేట్టుగా డ్రాపింగ్ మెకానిజమ్‌ను అందులో అమర్చాడు. ఇది డెలివరీ ఏజెంట్లకు ఏ విధంగా ఉపయోగపడుతుందో పరీక్షిద్దాం అనుకున్నాడు. అందులో భాగంగానే ఒక రోజు డెలివరీ ఏజెంట్‌గా మారాడు. డ్రోన్ సాయంతో ఒక రోజంతా డెలివరీలు అందించాడు. తన ప్రయోగం విజయవంతం కావటంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

'డ్రోన్‌ల ద్వారా చాలా ప్రాంతాల్లో డెలివరీలు జరుగుతున్నాయని వింటుంటాం. కానీ, ఎప్పుడూ వాటిని చూడలేదు. నాకు డ్రోన్‌పై ఉన్న విపరీతమైన ఇష్టంతో నా నైపుణ్యాలను ఉపయోగించి నేనొక ఇంటికి డెలివరీ చేసే విధంగా డ్రోన్‌ను తయారుచేశాను. భద్రత ప్రమాణాల మధ్యనే ఈ ప్రయోగాన్ని చేశాను. కస్టమర్ల ముఖంలో వెలుగు చూసి చాలా ఆనందం వేసింది. డ్రోన్ ద్వారా డెలివరీ చేయటం కల కాదు. రానున్న రోజుల్లో ఇండియాలో ఇది ప్రారంభమవుతుంది' అంటూ వ్యాఖ్యలు జోడించి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నాడు.

చిన్నారి ప్రాణం తీసిన సెల్‌ఫోన్ ఛార్జర్

కర్ణాటక: స్విచ్ బోర్డుకున్న సెల్‌ఫోన్ ఛార్జర్ ఓ చిన్నారి ప్రాణాన్ని బలిగొంది. కర్ణాటకలోని కార్వారకు చెందిన సంతోశ్‌కు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన రాష్ట్ర విద్యుత్తు సంస్థలో ఒప్పంద ఉద్యోగి. ఈయనకు బుధవారం ఉదయం ఆయన ఛార్జర్ నుంచి సెలఫోన్ తీసుకుని స్విచ్ ఆఫ్ చేయడం మర్చిపోయి విధులకు వెళ్లిపోయారు. కుమార్తె సాన్విధ్య(8నెలలు) ఛార్జర్ పిన్నును నోటితో పట్టుకుంది. విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మరణించింది. పాప మరణ వార్తను విన్న సంతోశ్ కార్యాలయంలో స్పృహ కోల్పోయారు. ఆయన చికిత్స పొందుతున్నారు.

క్యాబ్‌లో ప్రయాణంచేస్తూ కేజీ బంగారం పోగొట్టుకున్న మహిళ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆమె ఉద్యోగరీత్యా తరచుగా క్యాబిల్లో ప్రయాణంచేవారు. అలా ప్రయాణించే సమయంలో ఫోన్లో సంభాషణలు శ్రద్ధగా విన్న డ్రైవర్.. చివరికి మోసకారి అవతారమెత్తాడు. ఆమె తన జీవన 'రహస్య ఘట్టా'లను, వ్యక్తిగత సొంగత్యాలను ఇతరులతో పంచుకునే సమాచారాన్నే అడ్డుపెట్టుకుని బెదిరించి, డబ్బు లాగుతున్న క్యాబ్ డ్రైవర్ కిరణ్‌కుమార్(35)ను రామమూర్తినగర పోలీసులు అరెస్టు చేశారు. అప్పటికే ఆమెను బెదిరించి లాక్కున్న రూ.69 లక్షల విలువ చేసే 960 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. గత నవంబరులో ఆమె కిరణ్ కారులో బాణసవాడి నుంచి ఓవెంబీఆర్ లేఔట్‌కు ప్రయాణించారు. ఆ సమయంలో స్నేహితులతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. వ్యక్తిగత జీవిత వివరాలన్నీ చర్చల్లో దొర్లాయి. ఆ 'రహస్య' విషయాలను నిందితుడు ఆలకించాడు. ఆపై.. అదే కారులో పలు దఫాలు ఆమె ప్రయాణించడం కిరణ్‌కు అలుసుగా మారింది. ఆమె ఫోన్ నెంబర్ తీసుకుని 'వేరొక వ్యక్తి'లా మాట్లాడటం ప్రారంభించాడు. క్రమంగా ఆమె రహస్య వివరాలను ప్రస్తావించి బెదిరించడం మొదలు పెట్టాడు. ఆ మాటల నుంచి తప్పించుకోవడానికి రూ.20 లక్షలు దశలవారీగా డబ్బులు ఓ బ్యాంకు ఖాతాలో వేసింది. తనను బెదిరిస్తున్నది డ్రైవర్ కిరణ్ అని పసిగట్టిన ఆమె.. గట్టిగా హెచ్చరించింది. అక్కడితో డ్రైవర్ మరింత రెచ్చిపోయాడు. ఇప్పుడు.. నిజంగానే రహస్యాలన్నీ అందరికీ చెప్పేస్తానంటూ తీవ్ర బెదిరింపులకు దిగాడు. అతడి మాటల దాడి భరించలేక 960 గ్రాముల బంగారాన్ని ఇచ్చేసింది. ఇంకా నతాయిస్తుండటంతో చివరికి.. రామమూర్తినగర ఠాణా మెట్లెక్కడంతో కిరణ్ ఆట కట్టేసినట్లయ్యింది. అప్పటికే వివిధ ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో ఆ వ్యక్తి కుదువ పెట్టిన నగలను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

'కోటా'లో ఆగని ఆత్మహత్యలు

కోటా: రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. రెండు, మూడు వారాలకు ఒక ఆత్మహత్య కేసు నమోదవుతోంది. ఈ క్రమంలో మెడికల్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతోన్న మరో విద్యార్థి కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతడిని ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మన్‌జ్యోత్ గుర్తించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 17 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఉత్తర్‌ప్రదేశ్ రామ్‌పుర్‌కు చెందిన మన్‌జ్యోత్ ఛత్రా.. మెడికల్ ఎంట్రాన్స్ ఎగ్జామ్ శిక్షణ కోసం ఈ ఏడాది జనవరిలో కోటాకు వచ్చాడు. సీట్ కోచింగ్ తీసుకుంటున్న అతడు.. గురువారం ఉదయం తన హాస్టల్ రూమ్‌లో విగతజీవిగా కనిపించాడు. అస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

వివిధ ఎంట్రెన్స్ టెస్టులు, పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో.. పొరుగు రాష్ట్రాల నుంచి ఏటా వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ ఏడాది దాదాపు 2.5లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మహత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా.. ఈ ఏడాది ఇప్పటికే ఆ సంఖ్య 17కు చేరడం గమనార్హం. అంతకుముందు కూడా పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. వీటితోపాటు అనేక ఘటనల్లో విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించిన సందర్భాలూ ఉన్నాయి. అయితే, ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

పక్కింట్లో ఏం జరుగుతోందో ఎవరూ పట్టించుకోలేదు

నగర జీవితం.. ఇరుగుపొరుగు ఎవరి లోకంలో వాళ్లున్నారు. ఆ ఫ్లాట్‌లో ఏం జరుగుతోందో ఎవరూ పట్టించుకోలేదు. ఇటీవల ఓ రోజు సడన్‌గా ఇంట్లోంచి దుర్వాసన మొదలైంది. అలాంటి దుర్గంధం వారికి ముందెప్పుడూ తెలిసి ఉండకపోవడంతో మిగతావారిలో అనుమానం మొదలైంది. ఆలస్యం చేయకుండా వెంటనే ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వృద్ధురాలు మరణించిన విషయం వెలుగులోకి వచ్చింది. ముంబైలోని బోరీవాలి ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఇటీవల వెలుగు చూసిన ఘటన ఇది.

పోలీసుల వివరాల ప్రకారం, మృతురాలి వయసు 78. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఇటీవల ఓ రోజు అకస్మాత్తుగా కన్నుమూశారు. కానీ ఈ విషయం ఎవరికీ తెలియదు. చివరకు దుర్వాసన వస్తుండటంతో ఇరుగుపొరుగు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. అగ్నిమాపక సిబ్బందితో సహా ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు వృద్ధురాలు ఉంటున్న ఫ్లాటులుపు పగలగొట్టి లోపలికి వెళ్లారు. ఈ క్రమంలోనే ఆమె మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ప్రమాదవశాత్తూ సంభవించిన మరణంగా కేసు నమోదు చేసుకున్న పోలీసుల వృద్ధురాలి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆ నివేదిక తరువాత మరణానికి కారణమేంటో స్పష్టంగా తెలుస్తుందని చెబుతున్నారు.

వృద్ధురాలు అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నట్టు ఇరుగు పొరుగు వారు చెప్పారని పోలీసులు పేర్కొన్నారు. ఆమె కూతురు రేష్మ బీరేన్ సంఘరాజ్ అమెరికాలో ఉంటున్నారని వెల్లడించారు. తల్లి మరణవార్త ఆమెకు చెప్పామని పేర్కొన్నారు.

పంచాంగం
శుక్రవారం 04-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం
తిథి : బ. తదియ సా. 05.21
నక్షత్రం : శతభిషం ప. 12.12
వర్జ్యం : సా. 06.17 ల 07.48

జీవీఎంసీ ఆదాయాన్ని గండి కొడుతున్న జోన్ 3 రెవెన్యూ విభాగం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహావిశాఖ మునిసిపల్ కార్పొరేషన్ జోన్ 3 రెవెన్యూ విభాగంలో అక్రమాల మరో అంకం ఇది. ఏకంగా సుమారుగా మూడు కోట్ల 15 లక్షల విలువ కలిగిన ఆస్తికి కేవలం 27 వేల రూపాయల చలానాతో సరిపెట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన వైనం ఇది. అదికూడా రెవెన్యూ అధికారుల అందదండలతో నే జరిగినట్టు కార్యాలయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

సత్యం కంప్యూటర్స్ కూడలి సమీపంలోని ఒక స్థలాన్ని రెండుసార్లు మ్యుటేషన్ చేశారు. భర్త నుంచి భార్యకు భార్య నుంచి కుమార్తెకు గిఫ్ట్ డీడ్ గాను ఈ ఆస్తి బదిలీ అయింది. ఆస్తికి డబల్ మోటివేషన్ కట్టవలసిన ఉండగా కేవలం సుమారుగా 28000 మాత్రమే కట్టించుకొని, జూన్ 3 జోనల్ కమిషనర్ పరిధిలోనే, అప్రూవల్ చేశారు. ఈ ఆస్తి విలువ కోట్లల్లో ఉంటుంది.

దీని కొరకు రెండుసార్లు మ్యూట్యేషన్ ఫీజు కింద సదర వ్యక్తులు జీవీఎంసీ కి..మొత్తం చెల్లించాల్సి ఉండగా కేవలం 28 వేల రూపాయలు తప్పతపాలుగా కట్టియున్నారు.

ఇలా జీవీఎంసీ కి రావలసిన ఆదాయానికి గండి కొట్టి రెవెన్యూ అధికారులు తమ జేబులు నింపుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని కొరకు లక్షల రూపాయలు లంచంగా తీసుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు మూడు కోట్ల 15 లక్షల రూపాయల విలువచేసే ఈ ఆస్తి కి సంబంధించిన ఎటువంటి అనుమతులు కొరకైనా దరఖాస్తును రెవెన్యూ విభాగం జోనల్ కమిషనర్ తో పాటు జీవీఎంసీ ప్రధాన కమిషనర్ పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ప్రధాన కమిషనర్ నోటీసుకు తీసుకెళ్లకుండానే రెవెన్యూ విభాగం ఈ మొత్తం కథను నడిపారని తెలుస్తోంది. ఇంత మొత్తం బాగోతాన్ని నడిపిన రెవెన్యూ లోని కీలక అధికారిని ఉన్నతాధికారులు దృష్టి తమపై పడకముందానే నెట్టుకొస్తున్నారు. ఒక్కొక్క వ్యవహారానికి లక్షల్లో ఆమ్యామ్యాలు తిని జీవీఎంసీ కి రావలసిన ఆదాయాన్ని మాత్రం గాలికి వదిలేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది.

(మొదటి పేజీ తరువాయిలు)

మద్యం బంద్ - మూతపడ్డ సంతలు

భద్రత ఏర్పాట్లు చేశారు పోలీసులు.

వర్షంలోనూ..

అల్లూరి ఏజెన్సీలో భారీ వర్షాన్ని సైతం లే కూడ కొనసాగుతుంది బంద్. నేడు ఏజెన్సీలో జరిగే వారపు సంతలు రద్దు చేశారు. ఒడిశా నుండి వస్తున్న వ్యాపారస్తులు వెనుదగురుతున్నారు. ముంచింగి పుట్టు వద్ద రోడ్డుకు అడ్డంగా గిరిజన సంఘం బైఠాయించి నిరసన తెలుపుతున్నారు. బంద్ కారణంగా జీకే విధి నిర్మాణస్యంగా మారింది. దుకాణాలు మూతపడ్డాయి. వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. చింతపల్లి ల్లో హనుమాన్ జంక్షన్ వద్ద గిరిజన సంఘము నాయకులు ఆందోళన చేపట్టారు. బంద్ పిలుపు నేపథ్యంలో కొయ్యూరులో దుకాణాలు తెరుచుకోలేదు. నర్సీపట్నం డిపో నుంచి ఆర్టీసీ సర్వీసులు నిలిపివేశారు.

రోడ్డుపై కుర్చీలు వేసుకుని..

కొయ్యూరు మం మర్రిపాలెం చెక్ పోస్ట్ వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టింది. రోడ్డుపై కుర్చీలే వేసుకొని నిరసన తెలుపుతున్నరు గిరిజనులు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

నిమా నీడలో..

గిరిజన సంఘాల బంద్ పిలుపు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. మరోవైపు మావోయిస్టు వారోత్సవాల్లో ఈ రోజు నుంచి ముగిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తమయ్యారు పోలీసులు.

ఏపీలోని నిరుద్యోగులకు శుభవార్త : సీఎం

సెప్టెంబరు 3, 4 వారాల్లో ఏపీపీఎస్సీ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో పరీక్షలు జరగనున్నాయి. అక్టోబరు 10 వ తేదీకల్లా పరీక్షా ఫలితాలు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆన్ లైన్‌లో పరీక్షల ఫలితాలు విడుదల తర్వాత నెల రోజుల్లో ఇంటర్వ్యూలు జరుపనున్నారు. మొత్తం ప్రక్రియను నవంబరు 15 నాటికి పూర్తి చేసి అదే రోజు ఎంపికైన అభ్యర్థుల జాబితాను యూనివర్సిటీల వారీగా ప్రకటించనున్నారు

మెడికల్ హబ్‌గా తిరుపతి : వైవి.సుబ్బారెడ్డి

కలిసి ఆయన ప్రారంభించారు. వసతి భవనాన్ని పరిశీలించి రోగుల సహాయకులతో మాట్లాడారు. అనంతరం వారికి అల్పాహారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైస్రాయ్ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. టీటీడీ ఆధ్వర్యంలో స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం పేదలకు విశేష వైద్యసేవలు అందిస్తున్నాయని చెప్పారు. టాటా క్యాన్సర్ ఆసుపత్రి, అరవింద కంటి ఆసుపత్రిని కూడా తిరుపతికి తీసుకురావడానికి టీటీడీ తన వంతు సహకారం అందించిందన్నారు. రాబోయే రోజుల్లో స్విమ్స్‌లో శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజి, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తిరుపతి నగరం నడిబొడ్డున పేదలకు అనేక వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ ఆసుపత్రుల కంటే మిన్నగా ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్టు ఆయన చెప్పారు.

స్విమ్స్ లో వందలాది మంది రోగులు వైద్య చికిత్సలు పొందుతూ ఉంటారని, వార్డుల్లోని వారి సహాయకులు వసతి కోసం చాలా ఇబ్బంది పడుతూ ఉండటాన్ని తాను స్వయంగా గుర్తించి ఓపీ బ్లాక్ ఎదురుగా తాత్కాలికంగా షెడ్డు వేసి వారికి వసతి కల్పించామన్నారు. ప్రస్తుతం రూ.2 కోట్లతో అన్ని వసతులతో పక్కా భవనం నిర్మించామని, ఇక్కడ వారికి అన్నప్రసాదం కూడా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. ఈ భవనంపైన మరో రెండు అంతస్తులు నిర్మించడానికి రూ.4.40 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రోజుకు కనీసం నాలుగైదు వందలు పెట్టి లాడ్జీలో రూములు తీసుకోలేని పేదలకు ఈ వసతి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్య చికిత్సలు, వైద్య సేవలు అందించేందుకు 2023 మే 25వ తేదీ రూ.124 కోట్ల వ్యయంతో శ్రీ బాలాజి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ఆసుపత్రిలో కీలకమైన బంకర్ బ్లాక్ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఈ ఆసుపత్రిలో రూ.200 కోట్ల వ్యయంతో అత్యాధునిక యంత్రాలు, సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రూ.97 కోట్లతో కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణానికి తమ పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. శ్రీనివాస సేతు నిర్మాణపనుల్లో పాల్గొంటూ ఇద్దరు కూలీలు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదం కారణంగా గడ్డర్ విరిగిపోయి నిర్మాణం ఆలస్యమైందని, ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ ప్రారంభం

అంతకుముందు రూ.10.75 కోట్లతో నిర్మించిన ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ భవనాన్ని ఛైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డి ఈవో ధర్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్రాయ్ మీడియతో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులను చేయడానికి 1943లో ఎస్వీ అనాథ శరణాలయాన్ని టీటీడీ ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఎస్వీ అనాథ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాలమందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. అనంతరం బాలమందిర్ నిర్వహణ కోసం టీటీడీ ప్రత్యేకంగా ట్రస్టు ప్రారంభించిందన్నారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 12 తరగతి నుండి డిగ్రీ వరకు 500 మంది విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతూ చదువుకుంటున్నారని చెప్పారు. వీరికి చదువు తో పాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టీటీడీ కల్పిస్తోందని, బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజినీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని వివరించారు. 5 ఫ్లోర్లతో ఈ కొత్త హాస్టల్ బ్లాక్ నిర్మించామని, విద్యార్థులు చదువుకోవడానికి, భోజనం చేయడానికి ప్రత్యేకంగా హాల్లు ఉన్నాయని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జెఈవో శ్రీమతి సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ శ్రీ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిఈవో శ్రీ భాస్కర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, విజివో శ్రీ మనోహర్, బాలమందిర్ ఎఈవో శ్రీమతి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్5జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే

రాజధాని ప్రాంతంలో సుమారు 14 వందల ఎకరాల మేర పంపిణీ చేసింది. అమరావతిలో 50 వేల 793 మందికి ఏపీ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణ పత్రాలు మంజూరు చేసింది. ఇది ఎలక్ట్రానిక్ సిటీ కావున ఇక్కడ కాకుండా మరోచోట ఇవ్వాలనంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, రాజధాని ప్రాంతంలో 5 శాతం పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని.. సీఆర్డీఏ ఒప్పందం ప్రకారం ఇక్కడ జరగడం లేదని కోర్టుకు విన్నవించుకున్నారు రాజధాని రైతులు. హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్‌పై అధికార వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

శతశీతాంశు సీమస్కేల్ పిలిఫ్పార్ట్ బిశగా "జగనన్న సురక్ష" కార్యక్రమం

మస్తిష్కం లో పుట్టిన ఈ ఆలోచన ద్వారా రాష్ట్రంలో 93,17,287 సమస్యలు పరిష్కారం చేయగా మన భీమిలి నియోజకవర్గంలో ఈ నెల రోజుల వ్యవధిలో 47 జగనన్న సురక్ష క్యాంప్ లు నిర్వహించి 1,09,440 కుటుంబాలను నేరుగా కలిసి 25,858 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు అందివ్వడం జరిగిందన్నారు. అది కూడా సురక్ష ద్వారా పైసా రుసుము తీసుకోకుండా కేవలం 24 గం లు వ్యవధి లోనే సర్టిఫికెట్ లు అందివ్వడం చాలా సంతోషం గా ఉందని హర్షం వ్యక్తం చేసారు .

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - మండలం నాయకులు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

దృష్టిసమస్య ఉన్న విద్యార్థులకు పాఠ్యప్రణాళిక పుస్తకావిష్కరణ

పరిజ్ఞానమున్నారు. ఇటువంటి పుస్తకాలు మరిన్ని రచించాలని సూచించారు. పుస్తక రచయిత డాక్టర్ టి.షారోన్ రాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు విద్యను అందించడం, వారు స్వశక్తితో ఎదిగే విధంగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు. తద్వారా వారిని విలువైన మానవ వనరులుగా తయారు చేయడం సాధ్యపడుతుందన్నారు. ఇటువంటి విద్యార్థులకు ప్రత్యేకమైన కరికులం అవసరమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటిని పూర్తిచేసే విధంగా అవసరమైన కరికులం రూపకల్పన చేసామన్నారు.

బ్రెయిలీ ఉపకరణాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్, క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాల ప్రాధాన్యత, ఆవశ్యకత, స్వీయ నైపుణ్యాలు పెంపొందించడం తదితర అంశాలను పుస్తకంలో విపులీకరించారు.

కె.జి.హెచ్‌లో వైద్య సేవలు సంతృప్తికరం

పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.సివానంద,డా.సత్యప్రసాద్, డా.సంపత్, కె.జి.హెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ 'పాదయాత్ర' హామీ అమలైందా?

పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని అనకాపల్లి చెరకు రైతులు గుర్తు చేసుకుంటున్నారు.

పాదయాత్ర సందర్భంగా 2018 ఆగస్టు 29న అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ- "అనకాపల్లి అంటే తియ్యటి బెల్లం గుర్తుకొస్తుంది. అటువంటి బెల్లానికి గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పాదయాత్రలో రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్లం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుంది" అని హామీ ఇచ్చారు.

గిట్టుబాటు లేక చెరకు సాగు నుంచి రైతులు దూరం జరుగుతున్నారని ఆంధ్రప్రదేశ్ చెరకు రైతుల సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు బీబీసీతో చెప్పారు.

"ఆంధ్రప్రదేశ్‌లో పది సహకార షుగర్ ఫ్యాక్టరీలు సహా 29 షుగర్ ఫ్యాక్టరీలు ఉండేవి. అందులో 24 ఫ్యాక్టరీలను మూసేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాల్లో చెరకు సాగు అయ్యేది. గిట్టుబాటు లేక సాగు 1.4 లక్షల ఎకరాలకు పడిపోయింది. రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు అడిగితే కేసులు పెడుతున్నారు. దీంతో చెరకు రైతులు ఈ పంటపై ఆసక్తి కోల్పోతున్నారు" అని ఆయన తెలిపారు.

అనకాపల్లి చెరకు రైతులకు ఇచ్చిన హామీని జగన్ ముఖ్యమంత్రి అయ్యాక నిలబెట్టుకోలేదని అప్పారావు చెప్పారు.

అధికారంలోకి వస్తే చెరకు రైతులను ఆదుకుంటామన్న జగన్ హామీ విషయమై అనకాపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ప్రశ్నించేందుకు బీబీసీ ప్రయత్నించింది. ఈ కథనం పబ్లిష్ చేసే సమయానికి ఆయనఅందుబాటులోకి రాలేదు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 04-08-2023

అంతర్యామి

ప్రకృతిలో భాగమైన పూల మొక్కలు ఎల్లప్పుడూ ధ్యానంలో ఉంటాయి. అలా ఉండటం వాటి సహజ స్వభావం. పుష్పించడం వాటి అంతిమ లక్ష్యం.

అదే రీతిన మనిషిగా జన్మ ఎత్తిన ప్రతి ఒక్కరి జీవితలక్ష్యం- ప్రాకృతికంగా ధ్యాన పుష్పానికి అంతర్లీనంగాపరితపించడం.

కాని, ప్రకృతి మొత్తం ధ్యానోత్సవం జరుపుకొంటూంటే, ఒక్క మనిషి మాత్రం అందుకుభిన్నంగా బతుకీడ్వటం విచారకరం.

తల్లిగర్భంలో ధ్యానక్రియతో సంపూర్ణ ఆకృతి దాల్చిన మనిషి బాహ్య ప్రపంచంలోకి అడిగిడగానే (పుట్టగానే) ధ్యానం తాలూకు ఎరుకను క్రమంగా మరచిపోవడం మొదలుపెడతాడు.

అందువల్లే మనిషి బాల్యమంతా నిండు ఆరోగ్యంతో, ఆనందంగా గడిపి- వయసు పెరిగి వృద్ధాప్యాన్ని సమీపిస్తుంటే అనారోగ్యానికో, అశాంతికో చేరువవుతుంటాడు. కోల్పోయిన ఆనందం తిరిగి పొందడానికి, జీవితాన్ని సార్థకం చేసుకోవడానికి ధ్యానం ఉపకరిస్తుంది.

సుదీర్ణానుభవంతో పొందిన బుద్ధిబలాన్ని మనిషి కేవలం ఆస్తిపాస్తులు కూడబెట్టుకోవడంకోసం ఎ ప్రాపంచిక సౌఖ్యాలనిచ్చే వ్యామోహాల ఆకలి తీర్చడం కోసం వినియోగిస్తున్నాడే తప్ప- అసలైన అంతర్ జ్ఞాన విధివైపు దృష్టి సారించడానికి ఇష్టపడటంలేదు.

ఎంతో సాఫీగా సాగే సహజాతి సహజ జీవన గమనాన్ని ఉరుకులు, పరుగులతో అత లాకుతలం చేసుకుంటున్నాడు. ప్రధానంగా ఆయుఃప్రమాణం గరిష్ఠంగా నిలవడానికి ఉపకరించే నిద్రా దేవతనూవిస్మరిస్తున్నాడు. నిద్ర- మనిషికి ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన వరం.

అది మనిషి జీవితకాలంలో సగ భాగం.

కాలం నిండుకున్నాక నీకు జన్మ ఇచ్చినవాళ్ల మృత్యువు ఒడిలోకి చేరిపోతారు.

నువ్వు జన్మ ఇచ్చినవాళ్లు బతుకుతెరువుకోసం దూరతీరాలకు పలసపోతారు.

నీ తోబుట్టువులూ ఎవరిదారి వారు చూసుకుంటారు. ముందో వెనకాలో ఆయుష్షు తీరగానే జీవిత భాగస్వామి కాలం చేయక తప్పదు.

కానీ, నిద్రమాత్రం జీవితాంతం నీ వెన్నంటే ఉంటుంది.

ఉషోదయం, సాయం సంధ్యావేళల్లో ధ్యానం మంచిదని జీవితాన్ని పండించుకున్నవాళ్లు చెబుతారు.

మానసికంగా, శారీరకంగా శ్రమించి అలసిసొలసిన మనిషిని ప్రకృతే నిద్రలోకి జారుస్తుంది.

ఎందుకంటే, నిద్ర కూడా ధ్యానం లాంటిది.

దాహం వేసినప్పుడు నీళ్లు తాగడం, ఆకలి అనిపించినప్పుడు ఆహారం సేవించడం, నిద్ర వచ్చినప్పుడు ఉపక్రమించడం.

ఇవన్నీ ప్రాకృతిక ప్రామాణిక ధార్మిక జీవనం కిందకే వస్తాయి.

ధ్యానం- ఎరుకతో కూడిన నిద్ర

నిద్ర- ఎరుకలేని ధ్యానం. ఈ రెండూ మనిషికి ప్రాథమికంగా ఆరోగ్యం సమకూర్చేవి.

బురదమయమైన ఒక సీటి కొలను నిలకడ స్థితికి వచ్చినప్పుడు మళ్ళీ స్వచ్ఛమైన తేట నీళ్లతో కళకళలాడుతుంది. అదేరీతిన అనేకానేక ఆలోచనలతో సతమతమయ్యే మనసూ ఏ ఆలోచనా లేకుండా నిశ్చల స్థితికి చేరుకున్నప్పుడు- అది నిర్మలం అవుతుంది. ఫలితంగా దాని ప్రభావం శరీరంపైనా పడుతుంది.

కలతలే లేని కమ్మని నిద్రలో మనశరీరాలు పూర్తి విశ్రాంతిలో ఉంటాయి.

అప్పుడు ప్రకృతి అంతటా నిండిన విశ్వశక్తిని అవి తిరిగి పొందుతాయి.

అందువల్లే, ఉదయం నిద్ర లేవగానే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. చుట్టూ పరచుకున్న జీవితం కొత్త అనుభూతి కలిగిస్తుంది.

పంటకు రేటు ఉండటమే పాపమైపోయింది..
పాపం ఆ రైతు టమాటాలు అమ్ముకుని వస్తుండగా

చిత్తూరు: టమాట మోత మోగిస్తూనే ఉంది. మొన్నటి వరకు 10 రూపాయలకు దొరికే టమాట, ఇప్పుడు అందనంతగా మారిపోయింది. కిలో 150 నుంచి 200 వరకు పలుకుతుండడంతో ఏసీలో రైతు బజార్ల ద్వారా సబ్సిడీకి అందజేసే యత్నం చేస్తోంది ప్రభుత్వం. అయితే ఒకరికి ఒకే కిలో ఇస్తుండడంతో క్యూ లైన్లలో బారులు తీరాల్సి వస్తోంది. పని వదులుకుని కిలో టమాట కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. నిత్యావసరాల్లో టమాటది ప్రత్యేక స్థానం. ప్రతీ కూరలో టమాట ఉంటుంది. కనీసం ఒక కిలో అయినా తీసుకుందామనుకునే వారికి క్యూ కష్టాలు తప్పడం లేదు. కర్నూలు జిల్లా ఆదోనిలో రైతు బజార్లకు పెద్ద ఎత్తున తరలివచ్చారు ప్రజలు.మార్కెట్ యార్డులో కిలో 50 రూపాయలకు టమాట ఇస్తుండడంతో.. పిల్లా పాపలతో తరలివచ్చారు. మహిళల ధీటుగా మగవారు కూడా క్యూలో నిలబడ్డారు. 200 రూపాయలు పెట్టి సామాన్యుడు టమాటను కొనే పరిస్థితి లేక వచ్చామని కొందరు చెప్పగా, మరికొందరు మూడు, నాలుగు కొంటర్లు పెడితే బాగుండేదని అన్నారు. గంటల తరబడి క్యూ లైన్లో నిలబడడం కష్టంగా మారింది. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా లైన్లు పెట్టినప్పటికీ.. ఒకే కౌంటర్ ద్వారా ఇస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని నాలుగైదు కౌంటర్లు ఓపెన్ చేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సబ్సిడీ కింద ప్రభుత్వం 50 రూపాయలకు కిలో టమాటాను ఇవ్వడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ.. క్యూను దృష్టిలో పెట్టుకుని కౌంటర్లను పెంచితే బాగుండేదన్నారు మెజార్టీ ప్రజలు.

ఇక టమాటాలకు సంబంధించిన క్రైమ్ ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చిత్తూరుజిల్లా%పుంగనూరు మండలంలో టమోటా రైతుపై దాడి జరిగింది. టమోటాలు విక్రయించగా వచ్చిన రూ.4.50 లక్షలను దుండగులు లాక్కెళ్లారు. పుంగనూరు మండలం నక్కబండ గ్రామంలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. బాధిత రైతు లోకరాజ్‌ను పుంగనూరు ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నారు. అతని తలకు తీవ్ర గాయాలు అయినట్లు డాక్టర్లు తెలిపారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు బాటిల్స్‌తో తల పగల కొట్టి డబ్బు లాక్కెళ్లారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు
నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ 25వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజానంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ నిరంతరం పని చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు. అనంతరం ఒక వృద్ధురాలు తనకు ప్రభుత్వ పెన్షన్ అందుతుందని, అయితే అనారోగ్యం కారణంగా తన మందులకు నెలకు 4500 ఖర్చు అవుతుందని ఎమ్మెల్యేకు చెప్పడంతో ఇకపై ప్రతినెల 2000 రూపాయలు తన సొంత డబ్బులు నీకు పంపిస్తానని అభయమిచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కరి విజయలక్ష్మి అనే మహిళకు ఈ నెల నుంచి మంజూరైన పదివేల రూపాయల పెన్షన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌వర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌లు కొనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు ఇన్‌చార్జ్ దేవత అరుణ, దేవత కామేష్, నూకాంబిక దేవస్థానం చైర్మన్ దనిమిరెడ్డి నాగు, మున్సిపల్ కౌన్సిలర్లు పీరమానేనీని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, నర్సీపట్నం టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, వైసీపీ నాయకులు గుడబండి నాగేశ్వరరావు, శేషు, ఆరుగొల్లు రాజబాబు, వీరమానేనీని శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, డైరెక్టర్ లోకపరపు శారద, దాడి బుజ్జి, మున్సిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి, 23వ ఇన్‌చార్జ్ కణితి అన్నపూర్ణ, 27వ ఇన్‌చార్జ్ కొణతాల వరలక్ష్మి, వైసిపి టౌన్ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, కార్యదర్శి లలిత తదితరులు పాల్గొన్నారు.

పైవేటీకరణతో ధ్వంసమౌతున్న మహానగరం

వ్యాసకర్త డా॥ బి. గంగారావు
సెల్ : 9490098792

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం అంటే అక్కా బీచ్ అనో, కైలాసగిరనో కాదు. అలాగే పెద్ద పెద్ద హోటళ్లు, షాపింగ్ మాల్స్, స్టార్ హాస్పిటళ్లు, సైమాక్స్ థియేటర్లు, 30 అంతస్తుల భవనాలో కాదు. నేడు పాలకులు అభివృద్ధికి పీటినే కొలమానాలుగా చూపిస్తున్నారు. అంతేకాదు. విశాఖపట్నాన్ని నేనంటే నేను అభివృద్ధి చేశానంటూ గతంలో కాంగ్రెస్, నేడు బిజెపి, టిడిపి, వైసిపి తెగ పోటీపడి ప్రచారం చేస్తున్నాయి. వాస్తవం ఏమిటి?

మహా విశాఖపట్నం దేశాభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా స్వాతంత్ర్యానంతరం ఆవిర్భవించింది. ప్రభుత్వ పెట్టుబడితో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలు, సర్వీసులు, శాఖలు, సామాజిక మౌలిక సదుపాయాలు నెలకొల్పబడ్డాయి. వీటి ఆధారంగా ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు వంటివి ఏర్పడ్డాయి. స్థూలంగా చెప్పాలంటే మొత్తం విశాఖ ఆర్థికాభివృద్ధి కీ, ప్రజలకు ఆయువు పట్టు గాను ఉత్తరాంధ్రకు జీవగర్రగా ఇవి వెలుగొందుతున్నాయి. నేడు ప్రైవేటీకరణ విధానాలతో ఈ సంస్థలన్నీ దాడి తీవ్రతకు గురౌతున్నాయి. హిందూస్థాన్ జింక్‌ను వేదాంతానికి అమ్మేసి మూసేశారు. డిసెంబరు నాలుగు ముక్కలు చేసి పార్టుల్లో కలిపి ఉన్న పార్టును దళవ వారీగా అమ్మేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టారు. అదేమంటే స్టీల్ ప్లాంట్‌ని అమ్మేస్తే మీకెంటి నష్టం? ప్రైవేటీకరణ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని కేంద్ర మంత్రులు ఎదురు దాడికి దిగుతున్నారు. ఎట్లాగైనా ప్రభుత్వ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఇవే జరిగితే విశాఖ నగరం జవసత్వాలు నిర్వీర్యం అవుతాయి. 75 ఏళ్ల నుండి ప్రభుత్వ పెట్టుబడితో జరుగుతున్న క్రమ అభివృద్ధి కాస్తా ధ్వంసమౌతున్నది.

ప్రభుత్వ పెట్టుబడితో మహానగరంగా మారిన తీరు

కళింగ సామ్రాజ్యం కింద ఒక చిన్న మత్స్య గ్రామంగా విశాఖపట్నం ప్రారంభమైంది. తూర్పు సముద్ర తీరంలో ఉండటంతో బ్రిటీష్ వారికి చాలా ముఖ్యమైన ప్రాంతంగా దీనిని మలుచుకున్నారు. బ్రిటీష్ కాలంలోనే 1866లో మున్సిపాలిటీగా ప్రకటించబడింది. 1933లో పోర్టు ప్రారంభమైంది. ఇదేకాలంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే లైన్లు విశాఖ మీదుగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రా యూనివర్సిటీ, కింగ్ జార్జ్ ఆసుపత్రి స్థాపించారు. ఇవన్నీ బ్రిటీష్ వలస ప్రభుత్వ పెట్టుబడితో నిర్మాణం జరిగాయి. సింధియా షిప్ యార్డు, కాల్‌టెక్స్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నిర్మించబడ్డాయి. 1951 నాటికి లక్ష జనాభాకి విశాఖపట్నం చేరింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1947 నుండి 1990 వరకు ప్రభుత్వ పెట్టుబడితో విశాఖ నగరం విస్తరణతో పాటు అభివృద్ధి చెందింది. రైల్వే, పోర్టు వంటివి స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. ప్రైవేట్ ఆధీనంలో ఉన్న సింధియా షిప్‌యార్డు, కాల్‌టెక్స్ ఆయిల్ కంపెనీలను ప్రభుత్వం జాతీయం చేసి భారీగా పెట్టుబడులు పెట్టి విస్తరించింది.

తూర్పు రక్షణ నౌకాదళానికి ప్రధాన కేంద్రంగా విశాఖపట్నాన్ని చేశారు. యుద్ధ నౌకల మరమ్మతు యార్డుతో పాటు అనేక డిఫెన్స్ కార్యకలాపాల శాఖలను నెలకొల్పారు. ఆ తరువాత భారత హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ (బిహెచ్‌పివి), హిందుస్థాన్ జింక్, సింహాద్రి థర్మల్‌ప్లాంట్ తదితర సంస్థలు ప్రభుత్వ పెట్టుబడులతో నిర్మించారు. మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్ నిర్మించబడిరది. ఈ క్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అనేక పరిపాలనా కార్యాలయాలు వచ్చాయి. ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరించబడిరది. ప్రభుత్వ రంగంలో విద్య, వైద్య సదుపాయాలు పెంచబడ్డాయి. సామాజిక, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పెట్టుబడులు పెంచింది.

ఫలితంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతూ వచ్చాయి. ఉత్తరాంధ్రలో పాటు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వలసలు బాగా వచ్చాయి. వీరిలో అత్యధిక మందికి సంఘటిత రంగంలో ఉద్యోగాలు కల్పించబడ్డాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమల ఆధారంగా అనేక చిన్న తరహా పారిశ్రామిక కేంద్రాలు ప్రైవేట్ రంగంలో వచ్చాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాల విస్తరణ జరిగింది.

పెరుగుతున్న పట్టణీకరణను గమనించి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరాభివృద్ధి సంస్థ (ఉడా)ను 1978లో ఏర్పాటు చేసింది. అప్పటికే విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు నగరాల్లో పట్టణ భూ కేంద్రీకరణను నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పరిధిలో ఉన్న నగరాల్లో భూమి రేట్లు స్పెక్యులేట్ కాకుండా, కొద్దిమంది అధిపత్యం చెలాయించకుండా అందరికి అందుబాటులో ఉంచడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ భూముల్లోను, రైతుల నుండి భూములు సేకరించి ఉడా సంస్థ పెద్ద సంఖ్యలో లేఅవుట్లు వేసి అతి తక్కువ ధరలకు స్థలాలు కేటాయించటం ద్వారా నగరంలో అనేక మధ్యతరగతి కాలనీలు ఏర్పడ్డాయి. వీరంతా ప్రభుత్వ సంస్థల్లో పని చేసేవారే. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వారంతా సహకార సంఘాలుగా ఏర్పడి భూములు సేకరించుకొని నివాస కాలనీల నిర్మాణం చేసుకున్నారు. ఈ రోజు నగరంలో వున్న ప్రముఖ కాలనీలన్నీ ఉడా లేదా ఉద్యోగుల సహకార రంగం ద్వారానే ఏర్పడినవి. పుట్టగొడుగుల్లా వెలిసిన రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా కాదు. ఇదే సందర్భంగా వలసలుగా వచ్చిన లక్షల మంది పేదలంతా ప్రభుత్వ భూముల్లో, కొండల మీద ఇళ్లు నిర్మించుకున్నారు. నేడు ఇవన్నీ మురికి వాడలుగా కొనసాగుతున్నాయి. అనంఘటిత రంగంలో వున్న వీరంతా నేడు విశాఖ ఉత్పత్తి లోనూ, సేవల్లోను కీలక పాత్ర పోషిస్తున్నారు. 80వ దశకంలో స్టీల్‌ప్లాంట్ స్థాపనతో విశాఖపట్నం స్వరూపమే మారిపోయింది. రూ. 5 వేల కోట్లు పెట్టుబడి, 25 వేల మందికి ప్రత్యక్ష ఉపాధితో ప్రస్థానం ప్రారంభించ బడిరది. దీంతో ప్లాంట్ చుట్టూ లక్షల ప్రజల బతుకులు అల్లుకున్నాయి. తిరిగి విశాఖ నగరంలో వందల పరిశ్రమలు నెలకొల్ప ది-దిదిటానికి, వ్యాపార వాణిజ్య, సేవా రంగాల విస్తరణకు దోహదపడటమే కాకుండా దేశంలో విశాఖ ఒక పెద్ద పారిశ్రామిక మహా నగరంగా మారటానికి, ఆర్థిక స్థిరత్వానికి, పట్టణీకరణ స్థాయి పెరగటానికి స్థిరమైన పునాది వేసింది.

అభివృద్ధి అంటే స్టీల్ టౌన్‌షిప్

నగరం అంటే ఎలా ఉండాలి, అందులో ప్రజల జీవన విధానం, మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలో విశాఖ స్టీల్ ప్లాంట్ యొక్క టౌన్‌షిప్ ను చూస్తే తెలుస్తుంది. 75 ఏళ్ల స్వతంత్ర భారతావనికి, ప్రజల అభివృద్ధికి ఒక నమూనాగా ఉంటుంది. 3 వేల ఎకరాల్లో, 12 సెక్టార్లలో 30 వేల మందికి నివాస యోగ్యమైనదిగా నిర్మించారు. ప్రతి సెక్టార్‌కి ఒక షాపింగ్ కాంప్లెక్స్, పార్క్ ఉంటుంది. పెద్ద పెద్ద పార్కులు, క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియమ్‌లు, ఆడిటోరియమ్‌లు, జిమ్నులు, స్విమ్మింగ్ పూల్స్, గ్రంథాలయాలు, ఐదు అతి పెద్ద సామాజిక, సంక్షేమ ఫంక్షన్ హాళ్లు, నిర్వాసిత కాలనీలకు ప్రత్యేక సామాజిక భవనాలు వున్నాయి. 120 పడకల ఆసుపత్రి వుంది. 9 స్కూళ్లున్నాయి, వికలాంగులకు ప్రత్యేక స్కూల్ వుంది. అనేక రాష్ట్రాల వాళ్ళతో విభిన్న సంస్కృతులు, భాషలతో స్టీల్ టౌన్‌షిప్ ఒక మినీ భారతని తలపిస్తుంది. భూగర్భ విద్యుత్ కేబుల్, భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థల గురించి నరేంద్ర మోడీ ఇప్పుడు గొప్పగా ప్రచారం చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితమే ఏటిన స్టీల్ టౌన్‌షిప్‌ల నిర్మించారు. రెండు 0.5 టిఎంసి సామర్థ్య నీటి రిజర్వాయర్లు వున్నాయి. 24 గంటలు విద్యుత్ వుంటుంది. ప్రతి టన్నుకు ఒక మొక్క చొప్పున 75 లక్షల చెట్లు, మొక్కలతో...సుందరమైన, ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని కలిగి ఉంది. స్టీల్‌ప్లాంట్‌కే కాదు ప్రతి ప్రభుత్వ సంస్థకి ఉద్యోగుల కోసం కాలనీలు నిర్మించబడ్డాయి. విశాఖ నగరంలో సుమారుగా నేడు ప్రభుత్వ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సర్వీసుల కింద 25 వేల క్వార్టర్లు వున్నాయి. దేశంలో ప్రైవేట్ రంగంలో ఇటువంటి వ్యవస్థను మనం చూడలేం.

నగరానికి జీవం ప్రభుత్వ సంస్థలు

నేడు మహా నగరంలో సుమారు లక్ష మందికి పైగా...ప్రభుత్వ రంగ సంస్థలు, రక్షణ రంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారు. వీటిల్లో పని చేసి రిటైర్ అయిన వారు మరో 85 వేల మంది ఉన్నారు. విశాఖ అభివృద్ధి అంతా వీరి వినియోగం పైనే ఆధారపడి సాగుతున్నది. ఒక్క స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల వేతనాల నుండి నెలకు మార్కెట్‌లోకి సుమారు రూ. 300 కోట్లు వినిమయం లోకి వస్తున్నది. మొత్తం ఈ రంగాల్లో పని చేసే ఉద్యోగుల నుండి చూస్తే సుమారు నెలకు రూ.1200 కోట్లు పైబడి మార్కెట్లో వినిమయం జరుగుతున్నది. వ్యాపార, వాణిజ్య రంగాలు, షాపింగ్ మాల్స్, రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, విద్య, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్ వంటి అనేక ప్రైవేటు సంస్థలకు ప్రాణవాయువుగా వీరి వేతనాలు పనిచేస్తున్నాయి. ప్రైవేట్ సంస్థల వ్యాపారం పుష్కలంగా ఉండటంతో లక్షల మందికి వీటిల్లో ఉపాధి కల్పించబడింది. ఈ విధంగా విశాఖ నగరం ఒక మహా నగరంగా 20 లక్షల మందితో దేశంలో నేడు 17వ స్థానంలో ఉంది.

కనుక ప్రభుత్వ రంగ సంస్థలంటే కార్మికులనే పరిమితమైన భావన సరికాదు. ప్రభుత్వ రంగ సంస్థలంటే ప్రజల జీవన విధానం. ప్రజలకు ఆదాయాన్ని పున:పంపిణీ చేసే వాహకాలు. ఆర్థిక పరిపుష్టి కలిగిన ఉన్నతమైన జీవితాన్ని అందించే సాధనాలు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయి. నేడు దేశంలో ఉన్న ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు మహా నగరాలుగా మారటానికి ప్రభుత్వ పెట్టుబడే మూలకారణం.

ఈ ఆర్థిక పరిణామ క్రమాన్ని బిజెపి ధ్వంసం చేస్తున్నది. ఈ వ్యవస్థలను, రంగాలను, సంస్థలను బడా కార్పొరేట్ల పరం చేస్తున్నది. అందులో భాగంగానే విశాఖ నగరం లోని ప్రభుత్వ రంగ సంస్థలపై దాడి సాగిస్తున్నది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టింది. నగరం యొక్క అయువు పట్టును ధ్వంసం చేస్తున్నది. క్రమ దోపిడీకి కేంద్రంగా మారుస్తున్నది. నగరాన్ని ప్రజల కోసం కాక ప్రైవేట్ పెట్టుబడుల లాభాల కోసం మారుస్తున్నారు. దీనివల్ల ఆర్థిక అసమానతలు తీవ్రతరమౌతాయి. ప్రజల జీవితాలు చిద్రమౌతాయి. ఈ విధ్వంసకర విధానం మహా విశాఖ నగరానికే కాదు యావత్ దేశ ఆర్థిక వ్యవస్థకే పెనుముప్పు కలిగిస్తున్నది.

కళ్లు నక్షత్రాల్లా మెరిసిపోవాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా, తీసుకోవాల్సిన ఆహారాలు



మనిషి శరీరంలో ఉన్న జ్ఞానేంద్రియాల్లో కళ్లు చాలా ముఖ్యమైనవి. అవి లేకపోతే మనం ఏవీ చూడలేము. ప్రపంచం అంతా నల్లగానే కనిపిస్తుంది. ఆ అద్భుతమైన రంగుల లోకాన్ని చూడాలంటే కచ్చితంగా నేత్రాలు కావాల్సిందే. కళ్లు లేని వాళ్లు పడే బాధ చూస్తుంటేనే అది అర్థం అవుతుంది.

ఏ పనీ చేసుకోలేక వారు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. మరొకరి సాయం లేకుండా వారి పనులు కూడా వారు చేసుకోలేరు. అలాంటి సమస్యలు మీరు కూడా పడొద్దు అనుకుంటే కళ్లను కాపాడుకోవాల్సిందే. కళ్లు ఆరోగ్యం ఎంత బాగుంటే మీ జీవితం అంత బాగుంటుంది.

అయితే అవి కళ్లు ఆరోగ్యంగా ఉండాలన్నా, నక్షత్రాల్లా మెరిసిపోవాలన్నా కొన్ని ఆహారాలు తప్పనిసరి. కళ్ల ఆరోగ్యం బాగుంటనే మనిషి కూడా చాలా అందంగా కనిపిస్తాడు. కళ్లపైనే చాలా మంది అందం కూడా ఆధారపడి ఉంటుంది. మరి చేప కళ్ల లాంటి అందమైన కళ్లు కావాలన్నా, అవి బాగా కనిపించాలన్నా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఆకుకూరలు: ఆకుకూరలు దృష్టిని మెరుగు పరచడానికి చాలా బాగు ఉపయోగపడతాయి. అందులో ఉండే విటామిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వల్ల కళ్లు చక్కగా కనిపిస్తాయి. ముఖ్యంగా వీటిలో ఉండే లుటిన్ కూడా నేత్రాల ఆరోగ్యానికి మంచిది.

2. క్యారెట్: క్యారెట్ లో విటమిన్ ఏ, బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. విటామిన్ ఏ కంటి చూపునకు తోడ్పడుతుంది. దీని వల్ల రెటీనాలో ఉండే వర్ణ ద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయ పడుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి ఇన్ఫెక్షన్లు కూడా రాకుండా రక్షిస్తుంది.

3. చిలకడదుంప: చిలకడదుంపలో ఉండే విటమిన్ ఏ, విటమిన్ సీ, లుటిన్ లు అధికంగా ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది.

4. బాదాం: బాదాం పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. బాదాం తరచుగా తీసుకుంటే వయసు మీద పడడం వల్ల వచ్చే మచ్చల క్షీణత, కంటి శుక్లం సమస్యను నివారిస్తుంది.

5. గుడ్లు: గుడ్లలో లుటిన్, జియాక్సంతిన్ సమృద్ధిగా ఉంటాయి. ఇది వయసు సంబంధిత దృష్టి లోపం ప్రభావాన్ని తగ్గిస్తుంది. వీటిలో విటమిన్ సి, ఇ, జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి.

6. సిట్రస్ పండ్లు: సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ లగా విటమిన్ సి అనేది యాంటీ ఆక్సిడెంట్. ఇది వయసు సంబంధిత దృష్టి సమస్యలతో పోరాడుతుంది.

7. చేపలు: చేపల వల్ల కూడా కంటి ఆరోగ్యం చాలా బాగుంటుంది. వీటిలో ఉంటే ఒమేగా-3 కొవ్వు ఫ్యాటీ ఆమ్లాలు, యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కళ్లు మనకగా కనిపించే సమస్య ఉన్న వారికి ఆ సమస్యను దూరం చేస్తుంది.

సో ఇంకెందుకు ఆలస్యం... పైన చెప్పిన ఆహార పదార్థాలన్నింటినీ వారంలో ఒక్కసారైనా తినండి. అంటే ఒక్కో రోజు ఒక్కో రకమైన ఆహారం తీసుకుంటే కేవలం కళ్ల ఆరోగ్యమే కాదుమోయ్.. మీ శరీర ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.

హిమోగ్లోబిన్ లేకపోతే ఎన్ని రకాల సమస్యలో ?

మీరు ఎప్పుడైనా ఏదైనా అనారోగ్య సమస్య వచ్చినప్పుడు డాక్టర్ వద్దకు వెళ్తే.. డాక్టర్ పలు వైద్య పరీక్షలు నిర్వహించడం, అందులో ఎక్కువ ఛాన్స్ మీకు హిమోగ్లోబిన్ లోపం ఉందని చెప్పడం చూసే ఉంటారు. దానికి కారణం హిమోగ్లోబిన్ లేకపోవడం వల్ల శరీరంలో చోటుచేసుకునే మార్పులే ఆరోగ్య సమస్యల రూపంలో బయటపడుతుంటాయి.

ఇంతకీ హిమోగ్లోబిన్ లోపం ఎందుపల్ల ఏర్పడుతుంది అంటే.. ఐరన్ లోపం వల్ల హిమోగ్లోబిన్ లోపిస్తుంది. ఐరన్ ఉన్న ఫుడ్స్ తినకపోతే ముందుగా శరీరంలో ఐరన్ లోపిస్తుంది. ఆ తరువాత అది కాస్తా హిమోగ్లోబిన్ లోపానికి దారితీస్తుంది. అందుకే ఐరన్ ఫుడ్స్ ఎక్కువగా తినాలి. అలాగే విటమిన్ B12, ప్రొటీన్స్ వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

త్వరగా అలిసిపోతుంటారు

శరీరంలో ఎర్ర రక్త కణాలు కానీ లేదా హిమోగ్లోబిన్ కానీ తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సీజన్ అందడం ఇబ్బందిగా మారుతుంది. ఈ కారణంగానే హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారు త్వరగా అలిసిపోతుంటారు. అంతేకాకుండా హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారిలో తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు తిరగడం, చర్మం పేలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

స్త్రీ, పురుషుల్లో హిమోగ్లోబిన్ నార్మల్ లెవెల్స్ ఎంత ఉంటాయి ?

పురుషుల్లో నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 14.0 గ్రామ్స్ పర్ డెసిలిటర్ నుండి 17.5 gm/dl ఉంటాయి. స్త్రీల విషయానికొస్తే.. నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 12.3 gm/dl నుండి 15.3 gm/dl ఉంటాయి.

మెడిసిన్స్‌పై ఆధారపడకుండా హిమోగ్లోబిన్‌ని సహజంగా పెంచుకోవాలంటే.. పాలకూర లాంటి ఆకు కూరలు బాగా తినాలి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

పచ్చి బఠానీలు, పుప్పు ధాన్యాలు, బీన్స్ వంటి గింజల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. మీ ఆహారంలో వీటిని ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. డ్రై ఫ్రూట్స్‌తో పాటు ఎండు ద్రాక్షల్లోనూ ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

ఎలాంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరుగుతాయంటే ..

యాపిల్స్, ద్రాక్ష పండ్లు, అరటి పండ్లు, దానిమ్మ పండ్లు, పుచ్చకాయలు వంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ సహజంగా పెరుగుతాయి.

ఐరన్‌కి, హిమోగ్లోబిన్‌కి ఎలాగైతే లింక్ ఉందో.. అలాగే ఐరన్‌కి, విటమిన్ సి కూడా అంతే లింక్ ఉంది. ఐరన్ లోపంతో హిమోగ్లోబిన్ లోపం ఏర్పడినట్లుగానే.. ఒంట్లో విటమిన్ సి తగినంత మోతాదులో లేకపోతే.. మీరు తినే ఆహారంలో ఉన్న ఐరన్‌ని మీ శరీరం స్వీకరించలేదు. అందుకే ఐరన్ ఫుడ్స్ తీసుకునే క్రమంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజెస్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ పండ్లు, టమాటాలు వంటివి ఆహారంలో ఒక భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

సీతాఫలంతో క్యాన్సర్ కణాలకి చెక్

ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వాటితో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందడంతో పాటు సమస్యలను నివారించవచ్చు. ఎందుకంటే పండ్లలో మానవ శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. సీతాఫలం తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి

సీతాఫలంలో మానవ శరీరానికి అవసరైమన విటమిన్స్, మినరల్స్, ఇతర ప్రయోజనకర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ కారణంగా సీతాఫలం మన ఆరోగ్యాన్ని రక్షించగల శక్తిని కలిగి ఉంటుంది.

సీతాఫలంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

అలాగే ఫైబరిని ఎక్కువగా కలిగిన ఈ ఫలాలు శరీర జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి.. మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట వంటి జీర్ణ సంబంధ వ్యాధులను నివారిస్తాయి.

ఇంకా సీతాఫల్‌లోని అసిమైసిన్, బులాటాజమ్ అనే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలో ఏదైనా క్యాన్సర్ కణాలు ఏర్పడినా వాటిని నివారిస్తాయి.

ఇవే కాక ఈ పండ్లలో మెగ్నీషియం, పొటాషియం వంటి మినరల్స్ కూడా ఉన్నందున ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. అదనంగా గుండె సంబంధిత సమస్యలను నిరోధిస్తాయి.

బంగాళ దుంపలతో అప్పడాలు.. తయారు చేసుకోండిలా!



బంగాళాదుంపలతో తినే కూరలే కాదు.. చిరుతిళ్లు కూడా చాలా ఉన్నాయి. మార్కెట్లలో లభించే లేస్ వంటి చిప్స్ లలోనే కాదు.. బిస్కెట్ల తయారీలోనూ బంగాళాదుంపలను వాడుతున్నారు. ఆలుగడ్డలతో తయారు చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ బేస్డ్ గురించైతే ఇక ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పేరు వింటేనే నోట్లో నీళ్లూరిపోతాయి. ఇవన్నీ కాదు గానీ.. ఇంట్లోనే బంగాళాదుంపలతో అప్పడాలు తయారు చేసుకుని.. వాటిని వేడివేడి నూనెలో వేయించి.. పప్పు, సాంబార్ రైస్ లో నంచుకుని తింటే ఎలా ఉంటుంది ఒక్కసారి ఊహించుకోండి. ఇంకెందుకు లేటు.. ఇలా తయారు చేసేసుకోండి మరి.

బంగాళదుంపల అప్పడాల తయారీకి కావలసిన పదార్థాలు:

పెద్ద బంగాళాదుంపలు-1కిలో, ఉప్పు-3 టీ స్పూన్లు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత

తయారీ విధానం: బంగాళదుంపలపై పొట్టును శుభ్రంగా చెక్కు తీసేసి నీటిలో వేసుకోవాలి. ఒక్కొక్క దుంపను తీసుకుని స్లైసర్ తో చిన్న చిన్న స్లైస్ లుగా కట్ చేసుకుని.. వాటిని నీటిలో వేసి కడగాలి.

మరో గిన్నెలో నీరు పోసి.. అందులో కొద్దిగా ఉప్పువేసి వేడి చేయాలి. అవి వేడయ్యాక స్లైస్ గా చేసిన బంగాళదుంప ముక్కలను వేసి రెండు నిమిషాలు ఉడకింపాలి.

ఆ నీటిని వడగట్టి.. శుభ్రంగా ఉన్న కాటన్ వస్త్రాన్ని తీసుకుని.. బంగాళదుంప స్లైస్ లను ఒక్కొక్కటిగా దానిపై వడియాల మాదిరిగా ఉంచి ఎండలో పెట్టాలి. లేదా ఫ్యాన్ కిందైనా పూర్తిగా ఎండేంతవరకూ ఆరనివ్వాలి. కానీ ఎండలో పెడితే అవి పూర్తిగా ఆరతాయి.

ఇలా తడి లేకుండా ఆరబెట్టిన లేదా ఎండబెట్టిన బంగాళదుంప స్లైస్ లను డబ్బాలో గాలి తగలకుండా వేసి నిల్వ ఉంచుకోవాలి. ఇవి 6 నెలల వరకూ తాజాగా ఉంటాయి. ఎంతో సింపుల్ గా ఇలా ఆలూ అప్పడాలను తయారు చేసుకుని అన్నం తినేటపుడు నూనెలో వేయించుకుని తింటే .. ఆ రుచే వేరు.

కొబ్బరినూనెతో వంట చేస్తే సూపర్ బెనిఫిట్స్..!

కొబ్బరినూనెతో వంట అనగానే ఛీ అలా ఎవరు తింటారు అనుకున్నారు కదూ. కానీ.. మనం రోజూ వంటల్లో వాడే సన్ ఫ్లవర్, పామాయిల్, వేరుశెనగ నూనెల కంటే.. కొబ్బరినూనెతో తయారు చేసే వంటతినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కేరళ రాష్ట్రం వైపు ఎక్కువగా కొబ్బరినూనెనే వంటలో వాడుతారు. ఇందులో 90 శాతం సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇతర వంట నూనెలల్లో ఇవి నామమాత్రంగానే ఉంటాయి. కొబ్బరి నూనెలో ఉండే లారిక్ ఆమ్లం శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

ఊబకాయాన్ని తగ్గించడంలో కొబ్బరినూనెకు సాటి మరొకటి లేదు. సోయాబీన్ నూనెతో పోల్చితే.. కొబ్బరినూనెకే కొవ్వును కరిగించే శక్తి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పొట్టను తగ్గించడంలో కొబ్బరినూనె సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కరిగించి.. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది.

కొబ్బరి నూనె వంటలో ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. కొబ్బరినూనెలో లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణ వ్యవస్థలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. అలాగే కడుపులో మంటను కూడా తగ్గిస్తాయి.

మూర్ఛ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించాలంటే.. కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినడం మంచిది. అలాగని రెండు, మూడు గరిటల నూనెను ఒకేసారి వాడకూడదు. ఒకటిరెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వినియోగించి ఆహారాన్ని తయారు చేసుకోవాలి.

కొబ్బరి నూనెలో ఉండే లారిక్ యాసిడ్ దంతాల పటుత్వాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మెదడు పనితీరును కొబ్బరి నూనె మెరుగుపరుస్తుంది. అందుకే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినేవారిలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.

మీరు తరచుగా తలనొప్పితో బాధపడుతున్నారా?



మనిషి పుట్టిన తర్వాత అనారోగ్యానికి గురికావడం సర్వసాధారణం. అదేవిధంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి ఏ పనిపైనా స్పష్టంగా ఆలోచించడానికి అనుమతించదు. అందుకే తలనొప్పి వచ్చిన వెంటనే తగిన మాత్ర కోసం వెతకడం ప్రారంభిస్తాం. కానీ అది తప్పు. తలనొప్పులు జీవితంలో ఒక్కసారైనా రావనిది ఉండదు. ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం శరీరానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. బదులుగా తలనొప్పి, దాని దుష్ప్రభావాల నుండి బయటపడటానికి మరింత శక్తివంతమైన హెూం రెమెడీస్ కోసం వెళ్లడం మంచిది.

తలనొప్పి అనేక కారణాల వల్ల రావచ్చు. అయితే మీరు దానిని గుర్తించి దానికి తగిన పరిష్కారాన్ని కనుగొనాలి. చాలా సార్లు మనం ఎండ, వేడి, శబ్దం మొదలైన వాటి వల్ల తీవ్రమైన తలనొప్పి సమస్యను ఎదుర్కొంటాము. కొన్నిసార్లు తలనొప్పి అధిక శరీర ఉష్ణోగ్రత లేదా పిత్త ప్రభావం కారణంగా కూడా కనిపిస్తుంది. కొంతమందికి చల్లని వాతావరణం అంటే వర్షాకాలం, చలికాలం లేదా ఏసీ నుంచి సైనస్ తలనొప్పి వస్తుంది. ఇలాంటి అనేక సమస్యలకు హెూం రెమెడీస్‌తో పరిష్కారం లభిస్తుంది. ఇవి ఆరోగ్యానికి హాని కలిగించకుండా తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

తరచూ తలనొప్పి వచ్చిన ప్రతిసారీ తులసి ఆకులను ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. అందులో తేనె కలుపుకుని తాగితే తలనొప్పి తగ్గుతుంది.

శరీర ఉష్ణోగ్రత వల్ల తలనొప్పి వస్తుంటే, మజ్జిగ లేదా మంచినీళ్లు తాగడం లేదా మీ ఇంట్లో పటిక నూనె ఉన్నట్లయితే దానిని తలకు, పాదాలకు రాసుకుంటే తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు.

దీనికి మరో అద్భుతమైన రెమెడీ లవంగాలు. మీరు దానిని పాన్‌లో కొద్దిగా వేడి చేసి, అపై ఈ వేడి లవంగ మొగ్గలను శుభ్రమైన రుమాలులో చుట్టండి. కొంత సమయం పాటు దాని వాసనను ఆస్వాదించండి. ఇలా చేయడం వల్ల తలనొప్పి చాలా త్వరగా తగ్గిపోతుంది. ఇది చిన్న పిల్లలకు కూడా చేయవచ్చు. అంతే కాకుండా లవంగం, కొబ్బరినూనె కలిపి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుని జజ్జి పాలలో లవంగం ఉప్పు కలిపి తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఎండుమిర్చి, పుదీనాతో టీ తయారు చేసి తాగడం వల్ల కూడా తలనొప్పి నుంచి బయటపడవచ్చు. లేదా రోజూ తీసుకునే టీలో కొన్ని పుదీనా ఆకులు, మిరియాల పొడి వేసి బాగా మరిగించి తాగవచ్చు.

తమలపాకులను మిశ్రమం లేకుండా తీసుకుంటే తలనొప్పి కూడా తగ్గుతుంది.

6-7 ఎండుద్రాక్షలను ఉదయం లేదా రాత్రి లేదా రెండుసార్లు తీసుకుంటే తరచుగా వచ్చే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఒక నెల రోజులు అగకుండా రోజూ చేయాలి. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. కొన్నిసార్లు జీర్ణక్రియ బలంగా లేనప్పుడు కూడా తలనొప్పి కనిపిస్తుంది.

మరో సింపుల్ హెూం రెమెడీ ఏంటంటే.. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఇది తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొన్నిసార్లు కడుపులో గ్యాస్‌తో తలనొప్పి వస్తుంది. అందుకే దీనిని తగ్గించుకోవడానికి నిమ్మరసం, గోరువెచ్చని నీరు చాలా ఉపయోగపడతాయి.

తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు తులసి, అల్లం మంచి పదార్థాలు. ఈ రెండూ తలనొప్పిని తగ్గిస్తాయి. తులసి ఆకు, అల్లం రసం కలపండి. తర్వాత దీన్ని నుదుటిపై రాసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. దీనిని తినవచ్చు. కానీ తలకు అప్లై చేయడం వల్ల ఎక్కువ ఫలితాలు వస్తాయి.

ఇవన్నీ కాకుండా మరో ఎఫెక్టివ్ హెూం రెమెడీ చింతపండును నుదుటిపై రుద్దడం. ఇలా చేయడం వల్ల తలనొప్పి త్వరగా తగ్గిపోతుంది.

జాజికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మీకు తెలిసి ఉండవచ్చు. అంతే కాకుండా మీకు తలనొప్పి వచ్చినా, జాజికాయ పొడిని వేడి నీటిలో కలిపి తీసుకుంటే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

కూరల్లో సాధారణ ఉప్పుకి బదులు దీనిని వాడండి

ఇప్పుడు ఏ వయసువారిని కదిలించినా ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అంటుంటారు. ఒకప్పుడు వయసు పైబడిన వారిలో కనిపించే అనారోగ్య సమస్యలు.. ఇప్పుడు యుక్తవయస్సైనా రాకుండానే వచ్చేస్తున్నాయి. అందుకు కారణాలు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మన తినే ఆహారం, జీవనశైలే కారణం. ఉప్పు లేకపోతే ఏ వంటకూ రుచి ఉండదు. అలాంటి ఉప్పు కూడా ఇప్పుడు కల్తీ అయిపోతుంది. అయోడిన్ ఉన్నది వాడాలో లేనిది వాడాలో కూడా కన్ఫ్యూజనే. మన పెద్దలు కల్లుప్పు (గళ్ల ఉప్పు) వాడేవారు కాబట్టి.. వాళ్లకు నొప్పుల పరంగా ఇబ్బందులు వచ్చేవి కాదు.

ఇప్పుడు ఒళ్లు నొప్పులు వస్తున్నాయంటే వైద్యులు కూడా.. కొన్నిరకాల ఆయుర్వేద ఉప్పులను వాడాలని సూచిస్తున్నారు. పింక్ సాల్ట్, బ్లాక్ సాల్ట్ ఇలా రకరకాల ఉప్పులను తయారు చేస్తున్నారు. సాధారణ ఉప్పు కంటే.. నల్ల ఉప్పును ఆహారంలో తీసుకుంటే మంచిదని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

ఇది ప్రత్యేకంగా విడిగా తీసుకోవాల్సిన పనిలేదు. సాధారణంగా కూరల్లో ఉప్పును ఎలా వేస్తామో.. దానికి బదులు నల్ల ఉప్పును వేస్తే చాలు. ఈ ఉప్పును వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపుబ్బరం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు బాగా పనిచేస్తుంది.

కండరాల నొప్పులు, గుండెల్లో మంట, కాలి పిక్కలు పట్టేయడం వంటి సమస్యలను కూడా నల్ల ఉప్పు తగ్గిస్తుంది.

అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారికి నల్ల ఉప్పు మంచి ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల రక్తం పలుచబడటంతో పాటు.. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా కూడా ఉంటుంది. గుండెజబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది.

నల్ల ఉప్పును రోజూ తీసుకుని ఆహారంలో కలిపి తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గడంతో పాటుగా.. సైనస్, దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది. అంతేకాదు షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

నేటి కోతల నేతలు".

నేటి నేతలు కోతలకే పరిమితం.
సామాన్యుని రాతలు మార్చరు,
ఏ నేతా! నేతలు అందరూ వారి
రాతలు వారు మార్చుకుంటూ
ఉంటూ నేతలవుతారు.
అందుకే వారిని చూసి
నేతలవుదామని ఉవ్విళ్ళు
ఊరుతున్న నేటి యువత.
వరదలు, విపత్తులు
సంభవిస్తే ఈ నేతలకు
పండగే పండగ.
కారణం పంపకాల పేరుతో
దొరికినంత కాడికి
దోచుకోవచ్చు, దాచుకోవచ్చు.
ఇటు రాష్ట్రం నుంచి కానీ
అటు కేంద్రం నుంచి కానీ
నిధులు రాక మానవని
వారికి తెలుసు. నేతల
విధానాలు కూడా ఎలా
నొక్కాలి, ఎలా బొక్కాలి
అన్నంతగా వారికి తప్ప
వేరొకరికి తెలియదు.
అందుకే రాజకీయాలలొకి
వచ్చిన అనతి కాలంలోనే
కోట్లకు పడగ లెత్తుతారు.
మరలా మరలా పదవి కోసం
పాట్లు పడుతూనే ఉంటారు.
ప్రజా సేవ కోసం అనుకుంటే
పొరబాటే. ప్రజా ధనం ఎలా
కొల్లగొట్ట వచ్చు అన్నది వారికి
వెన్నతో పెట్టిన విద్య.
అందుకే ఈ మధ్య సినీ హాస్య
నటులు, క్రికెట్ క్రీడాకారులు
రాజకీయ ప్రవేశానికి కుతూహలం
గా ఉన్నారు. నేటి నేతకు చేతకాని
విద్య అంటూ లేదు. చదువుతో
పని లేదు. కొత్త ప్రాంతీయ
పార్టీలు పుట్టుకు రావటానికి నేటి
నేతల
చేతలలో భాగమే. నేతల రంగ
ప్రవేశం సమాజ సేవకోసం
అనుకుంటే పొరబాటే.
నేతలు ప్రజల వెతలు
తీర్చడానికి కానే కాదు,
కలలను సృష్టించి
కాసులు కూడ బెట్టుకోడానికే
అన్నది జగద్విదితం.
నేటి నేతల వల్ల జనాలకు
వాతలు తప్పేటట్టు లేదు.
ఇప్పటికయినా మన కొందరి
నేతల మనోగతం
అవగత మైనదని
భావిస్తూ.....

డాక్టర్. నండూరి రామకృష్ణ

క్విట్ మోడీ - సేవ్ ఇండియా

ఆగస్టు-9న జరిగే దీక్షలను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆగస్టు 9 'క్విట్ ఇండియా' స్ఫూర్తితో మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడు కోవటానికి మహా ధర్నాలకు కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కేంద్రంలో ఆగస్టు -9న దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల సమ వేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం జయప్రదం కోసం ఆగస్టు-5,6 తేదిలో పరిశ్రమల వద్ద గేటు మీటింగ్‌లు, జనరల్‌బాడీ సమావేశాలు, పాదయా త్రలు చేపట్టాలని, ఆగస్టు-7 స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తు న్నామని ఈ కార్యక్రమాలలో కార్మికులు, ఉద్యోగులంతా ఐక్యంగా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

9 సం?ల మోడీ పరిపాలనలో కార్మిక సమస్యలు ఏవి కూడా పరిష్కారం కాలేదు. కనీస వేతనం 26వేలు రూ.లకు పెంచాలని డిమాండను పెడచెవిన పెట్టిందన్నారు. స్కీంవర్కర్లను పర్మినెంట్ చెయ్యాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర కీలక రంగాలతో సహా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు మోడీ ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 900 రోజులుగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నప్పటికీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణే లక్ష్యంగా ప్రకటనలు పదే పదే చేస్తున్నదని దీనిని కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు.

అసంఘటితరంగ కార్మికులందరికీ ఏఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సామాజిక భద్రతా పథకాన్ని ప్రకటించాలని, కాంట్రాక్ట్ వర్కర్లకు సమానమనికి సమాన వేతనం చెల్లించాలని. కొత్త పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ను పునరుద్ధరించాలని, కనీస ఇపిఎస్ పెన్షన్‌ను రూ.9 వేలకు పెంచాలన్న కొర్కెలను కేంద్ర బిజెపి ప్రభుత్వం బేఖాతరు చేస్తోందన్నారు. ప్రతి సంవత్సరం జరపాల్సిన త్రైపాక్షిక భారత కార్మిక మహాసభను 2015 నుండి జరపడం లేదని, ఈ మహాసభలు జరిగితే కార్మిక సమస్యలు చర్చలకు వస్తాయని అఖిల భారత సమ్మెలతో కూడిన పోరాటాలు చేస్తున్న కార్మిక సంఘాలను పిలిచి చర్చించాలన్న ఇంగిత జ్ఞానం కూడా మోడీ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వ విధానాల వలన ధరలు ఆకాశానికి అంటి, వేతనాలు పాతాళానికి పడిపోతున్నాయని, పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరుగుతోందని, సంపద మొత్తం కొద్ది మంది అదాని, అంబాని వంటి వారి చేతుల్లో పోగుపడి అర్థిక సంక్షోభాలకు దారి తీస్తాందన్నారు.

కార్మికులు, ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించటానికి మోడీ ప్రభుత్వం మతాల వారీగా ప్రజలను నిట్టనిలువునా చీలుస్తాందని. మైనా ర్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర సామాజిక తరగతులపై సంఘపరివారం నిత్యం దాడులు చేస్తాందని, అదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు సేవ చేయటానికి ప్రజల మధ్య మోడీ ప్రభుత్వం చిచ్చు పెడుతుందని తాజాగా జరిగిన మణిపూర్ ఉదంతం తెలియజేస్తాందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో తామే అధికారంలో ఉండాలనే తలంపుతో మోడి డబల్ ఇంజన్ ప్రభుత్వాల గురించి మాట్లాడుతున్నారని, డబల్ ఇంజన్ కాదుకదా, సింగిల్ ఇంజన్‌లో కూడా బిజెపి ప్రభుత్వం ఉండటానికి వీలు లేదు అన్నారు.

ఈ ప్రభుత్వం కొనసాగితే మన పిల్లలెవరికీ ఉద్యోగాలు రావని, ప్రభుత్వరంగ సంస్థలన్ని మూతపడి లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతారని, పర్మినెంట్ ఉద్యోగాలనేవి లేకుండా కార్మికులు బానిసలౌతారన్నారు. "ఈజ్ ఆఫ్ డూయింగ్" ఫిక్స్‌డ్ టర్మ్ విధానం వల్ల ఉద్యోగాల్లో పెట్టుకోవటం, తీసివేయటం యజమానుల ఇష్టారాజ్యం అవుతుందన్నారు. వ్యవసాయం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోయి ఆహార సంక్షోభాలు వస్తాయని, మిగిలి ఉన్న సబ్సిడీలు కూడా ఒకప్పటి మాటలాగా అయిపోతాయని, అందుకనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడాలని కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు.

రాష్ట్రంలో ఉన్న 3 ప్రధాన రాజకీయ పార్టీలు కార్మికుల ప్రయోజనాలకనుగుణంగా నడవాలి. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రాంతీయ పార్టీలు మోడీ ప్రభుత్వంతో పోరాడటం చేయటం లేదని, ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రయోజనాలను ప్రజలే కాపాడుకోవాలని, వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడిరచాలన్నారు. అందుకు వేదికగా ఉండే ఆగస్టు 9న " క్విట్ ఇండియా స్ఫూర్తితో "క్విట్ మోడీ - సేవ్ ఇండియా" నినాదంతో జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న దీక్షలలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు, శ్రమ జీవులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధానకార్యదర్శి ఎం.మన్మథరావు, జె.రామకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు, సిఎఫ్‌టియుసి అఖిల భారత అధ్యక్షులు ఎన్.కనకారావు, ఆర్.లక్ష్మి, ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎ.శంకరరావు, ఐఎఫ్‌టియు నాయకులు టి.లక్ష్మి, బి.భూషణం, వైఎస్ఆర్‌టియుసి శశిభూషణ్, ఎఐఎఫ్‌టియు మణిరాజ్, రామచంద్రరావు, పాప్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వై.రాజు, ఎసిఎంఎస్ఆయు నాయకులు కెవిపి చంద్రమౌళి, సిఐటియు నాయకులు ఎం.సూరీడు, జి.పోలీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ట్రైల్ కేసులపై వర్క్ షాప్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్, కైలాసగిరి సమావేశ హాల్ నందు ముఖ్యమైన పెండింగ్ ట్రైల్ కేసులపై వర్క్ షాప్ జిల్లా ఎస్పీ కే మురళీకృష్ణ ఆధ్వర్యంలో గిరింది . అందులో భాగంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ తీవ్రమైన నేరాల్లో వివిధ కోర్టులలో సమర్పించిన అభియోగ పత్రాలను కోర్టు విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరికువల ను దర్యాప్తు అధికారులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు మార్గ నిర్దేశం చేయాలని, తద్వారా ఆ కేసుల్లో నిందితులకు శిక్షలు పడుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.4వ ఏ.డి.జె కోర్టు అదనపు పి.పి ఎం.డి.బర్కత్ అలీ ఖాన్(గ్రేడ్ 1), 4వ ఏ.డి.జె కోర్టు మరియు మహిళా కోర్టు జ.శ్రీనివాస్, పి.డి.జె కోర్టు పి.పి కె.జగదీశ్వరరావు, 2వ ఏ.డి.జె కోర్టు అదనపు పీ.పి పి.పాపారావు, 7వ ఏ.డి.జె కోర్టు స్పెషల్ పీ.పి డి.ఎస్.శైలజ దేవి, 10వ ఏ.డి.జె కోర్టు అనకాపల్లి అదనపు పీ.పి వి.వెంకట్రావు, పాక్సో కోర్టు స్పెషల్ పీపీ కె.కృష్ణ,12వ ఏ.డి.జె కోర్టు అదనపు పీ.పి వి.దేవానందరావు, ఎస్సీ ఎస్టీ కోర్టు అదనపు పీ.పి బి.వి.ఆర్.మూర్తి పాల్గొని తమ విలువైన సమయాన్ని వెచ్చించి, అధికారులకు సలహాలను సూచనలు ఇచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించి మెమెంటో లు అందజేశారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రిమ్స్) పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, అనకాపల్లి దిశా డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, అర్మ్డ్ రిజర్వు డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, జిల్లా సిబలు , ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మన్యం బంద్ ప్రశాంతం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు లోయ లో రాష్ట్ర మన్యం బంద్ ప్రశాంతంగా సాగింది ఈ బందులో అనేక గిరిజన సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ర్యాలిని జయప్రదం చేశారు ఈ సందర్భంగా గిరిజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ బాలదేవ్ మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసులకు జరుగుతున్నటువంటి మారణకాండకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి ఈ బందుకు ప్రజానికమంతా ఈ బందులో పాల్గొని విజయవంతం చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు ఆదివాసీలకు హక్కుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 3ని చట్టబద్ధం చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసింది ఆ తీర్మానాన్ని రద్దు చేయాలని ఈ బంద్ ప్రధాని ఉద్దేశమని అంతేకాకుండా మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ కల్పించాలని మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆదివాసి సంఘాలు మరియు డి ఎల్ వో ఎస్ ఎఫ్ ఐ గిరిజన మహిళా సంఘాలు ఈ బందులో పాల్గొన్నారు ఈ బందులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ తన పోలీస్ సిబ్బందితో అప్రమత్తం చేశారు దీంతో బందు ప్రశాంతంగా సాగింది

క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి కారకు నిధులు మంజూరు చేయాలి... ఎమ్మెల్యేకు వినతి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో 50 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చెయ్యాలని గురువారం సెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అధీప్ రాజ్ ని నమ్మి దొడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద మండలంలోని పాస్టర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. స్మశాన వాటిక చుట్టూ రక్షణ గోడ, తాగునీటి బోరు, పెద్దు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో అనేక సార్లు మండల అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సమస్య పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్మశాన వాటిక అభివృద్ధికి తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని పాస్టర్లకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో పాస్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ క్రైస్తవ గ్రౌండ్ కమిటీ ప్రతినిధులు డి. సాల్మన్ రాజ్, సిహెచ్. జయరాజ్, వై. డేవిడ్ రాజ్, జి. జి. సుందర్ రావు,పి. టి.వస్సిన్, కే. డానియల్ రావు, ఎండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష' విజయవంతం

96 శాతం సమస్యల పరిష్కారం- మంత్రి గుడివాడ వెల్లడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. గురువారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15,004 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంల ద్వారా అయా క్లస్టర్ల పరిధిలో ఉన్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కోటి 46 లక్షల కుటుంబాలను సర్వే చేసి, 93.57 లక్షల విజ్ఞప్తులను సేకరించారని తెలియజేశారు. వీటిలో 45 లక్షల ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 41 లక్షల ఇన్కమ్ సర్టిఫికెట్లు, సుమారు రెండున్నర లక్షల రెవిన్యూ సర్టిఫికెట్లు వంటివి జారీ చేశారని అమర్నాథ్ వివరించారు. ఒక్క జూలై 18వ తేదీనే సుమారు ఏడున్నర లక్షల అభ్యర్థనలను పరిష్కరించారని, ఇది ఒక రికార్డు అని అమర్నాథ్ చెప్పారు.ఇదిలా ఉండగా అనకాపల్లి నియోజకవర్గంలో 73 సచివాలయాల పరిధిలో 72,317 కుటుంబాలను సర్వే చేసి 47 వేల అభ్యర్థనలను స్వీకరించి, 45,700 పరిష్కరించామని అంటే దాదాపు 96 శాతం మందికి వారు కోరుకున్న ధ్రువపత్రాలు అందజేశామని మంత్రి అమర్నాథ్ తెలిపారు. మరి కొంతమంది అభ్యర్థనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వారిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అమర్నాథ్ వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో 522 జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించామని, 5,28,000 గృహాలకు వెళ్లి సచివాలయ సిబ్బంది వారికి అవసరమైన ధ్రువపత్రాలవివరాలను తెలుసుకుని మూడు లక్షల 50 వేల సమస్యలను పరిష్కరించారని మంత్రి తెలియజేశారు. దేశ చరిత్రలోనే ఇటువంటి కార్యక్రమం ఎక్కడ జరగలేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చిన ఈ ఆలోచనతో చాలా వరకు సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన తెలియజేశారు. గతంలో సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, అలాగే సర్టిఫికెట్లకు ఎంతో కొంత మొత్తం చెల్లించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా సురక్ష క్యాంపులలో కేవలం ఒక్క రోజులోనే సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. అలాగే గడవగడవకుమన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్ళినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పిలైనంత త్వరగా పరిష్కరిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు.

అనకాపల్లి రోడ్డకు మహర్దశ.

అనకాపల్లి నియోజకవర్గంలో ప్రధాన రహదారులకు మహర్దశ పట్టనుంది. జిల్లా కేంద్రమైన అనకాపల్లి ముఖద్వారం సుంకరమెట్ట నుంచి పట్టణంలోకి వచ్చే రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అలాగే జలగలమధుం%శ% జంక్షన్ నుంచి శారద బ్రిడ్జి వరకు ఉన్న రోడ్డుతో పాటు, నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి గుండాల జంక్షన్ వరకు ఉన్న రోడ్లను 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నామని అమర్నాథ్ చెప్పారు. అలాగే అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డును 400 కోట్ల రూపాయలతో విస్తరించనున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇందులో 151 కోట్ల రూపాయలను నిర్వాసితులకు పరిహారం

అందజేయనున్నామని, 245 కోట్ల రూపాయల ఏపీఐఐసీ నిధులతో 100 అడుగుల రోడ్డును నిర్మించనున్నామని ఆయన చెప్పారు. అతి త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అమర్నాథ్ తెలిపారు. అదే విధంగా కసింకోట- బంగారుమెట్ట రోడ్డును 32 కోట్లతో నిర్మించనున్నామని ఆయన చెప్పారు. అలాగే బుచ్చయ్యపేట- నర్సీపట్నం రోడ్డును 110 కోట్ల రూపాయలతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ రోడ్ల విస్తరణ పూర్తి అయితే పారిశ్రామికవాడలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని తద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కాగా కోడూరు ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అమర్నాథ్ చెప్పారు.

రెండు కోట్లతో టీటీడీ కళ్యాణ మండపం.

ఇదిలా ఉండగా అనకాపల్లి పట్టణంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాల్సిఉందని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

నర్సీపట్నం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ శాంతి ర్యాలీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉదయం 10 గంటలకు సిఐఎం, కాంపౌండ్, ప్రాంగణము నుండి ప్రార్థనతో ప్రారంభించి, మణిపూర్ లో అల్లర్ల గురించి మణిపూర్ మొదటి స్థితి రావాలని శాంతి కలగాలని నినాదాలు శాంతియుతంగా చేశారు.

ఆర్డీవో కార్యాలయం దగ్గర ఆగి ఆర్డీవో బై రాయిని, కలిసి ఆరు మండలాల పాస్టర్లు వినతి పత్రము ముఖ్యమంత్రి కి అడ్రస్ చేస్తూ ఇచ్చారు ఆర్డిఓ బైరాం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపుతానని హామీ ఇచ్చారు. అనంతరము పాల్ గాటు సెంటర్, సిఎంఆర్ సెంటర్, కాంప్లెక్స్ ,మరియు మోర్ జంక్షన్, వరకు ప్రార్థనకు పాటలు పాడుతూ మణిపూర్ రాష్ట్రానికి శాంతి కలగాలని నినాదాలు చేశారు.

పాస్టర్ ప్రమోద్ కుమార్

క్రైస్తవులు మీద దాడులు వెంటనే ఆపాలని అధికారులు పట్టించుకోవాలని అన్నారు.

పాస్టర్ కృపా సెల్వం

మణిపూర్ లో హత్యలు, మానభంగాలు, గర్భిణీ స్త్రీలను హింసించే విధానం దారుణమని. 5000 గృహాలు కాల్చివేసారని సుమారు 500 చర్చిలను దహనం చేశారని మేము ఖండిస్తున్నాం అన్నారు.

నైసిపి జోనల్ మహిళా ఇన్చార్జ్ పిలా వెంకట్ లక్ష్మి

మణిపూర్ జరుగుతున్న హత్యలు అల్లర్లను వాటిని వెంటనే ఆపాలని అనేక ఇళ్లను చర్చిలను దహనం చేశారని అవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో ఎవరు ఎవరినైనా ఆరాధించవచ్చని. ఇటువంటి హింసలు వెంటనే ఆపాలని.... జరుగుతున్న కార్యక్రమానికి వచ్చిన మండలాల పాస్టర్లు సంఘ పెద్దలు విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరైన మహిళలకు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ లిఖిత కె కె రాజు గారులి ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యా లయం కు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవిం చారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రా లు, దరఖాస్తులు తీసు కుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

బి.ఎల్.ఓ.లుఎన్నికల విధులకే ప్రాధాన్యత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి బూత్ స్థాయి అధికారులు ఎన్నికల విధులకే మొదటి ప్రాధాన్యతను ఇస్తారని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి డి ఆర్ ఓ పి.వెంకటరమణ స్పష్టం చేశారు. ఈ విషయంలో వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఆయన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రణాళికాయుతంగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బి ఎల్ వో లు డోర్ నంబర్ ప్రకారము ఓటర్ జాబితాను తనిఖీ చేసి మార్పులు చేర్పులు తప్పొప్పులను సవరిస్తారని చెప్పారు. 0 డోర్ నెంబరు, పదిమంది కన్నా ఎక్కువ ఓటర్లు ఒకే ఇంట్లో ఉన్నట్లయితే, 100 సంవత్సరాల దాటిన ఓటర్లు ఏటిపై క్రుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. బిఎల్ఓ వెంట వార్డు వాలంటీర్ వెళ్లకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఏ ప్రాంతంలోనైనా తప్పులు నమోదయినట్లు తెలిస్తే రాజకీయ పార్టీల వారు తమ దృష్టికి తీసుకు వచ్చి ఆదర్శనీయమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని కోరారు. ఓటర్ల నమోదు, తప్పొప్పుల పరిశీలన ప్రత్యేక క్యాంపైనింగులో తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అన్ని డోర్ నంబర్ల ఇళ్ళను తప్పక తనిఖీ చేస్తారని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.80% ఓట్లు ఆధార్ తో అనుసంధానం అయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), కే.హరినాథ బాబు (ఆమ్ ఆద్మీ) వై. ఎన్.భద్రం, సిపిఐ ఎస్.వి.వి. రామచంద్రరావు (బి.ఎస్.పి) తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల గడప వద్దకే ప్రభుత్వ పాలన కె.కె.రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజల గడప వద్దకే ప్రభుత్వ పాలన అందించాలన్న లక్ష్యంతో ప్రజాసమస్యలను స్వయంగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించాలన్న నినాదం ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన 'జగనన్న సురక్ష' కార్యక్రమం రాష్ట్రంలో నరికొత్త చరిత్రను సృష్టించిందని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త ,రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఈ మేరకు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పౌరుడినీ అప్యాయంగా పలకరించి, ప్రతి గడపకు స్వయంగా వెళ్లి ప్రతి తల్లి,తండ్రి,అక్కా,,చెల్లి అంటూ పలకరించి,ప్రభుత్వ సేవలను అందుకోవడంలో వారికేమైనా సమస్యలున్నాయా అనేది అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం కోసం ఏపిం జగన్ గారు జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారనీ ప్రజలు ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. తన ప్రతినిధులుగా అధికారులు, వాలంటీర్లు నేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సీఎం జగన్ ఆకాంక్షించారని అన్నారు.

అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో, ప్రజలెవరూ ఇబ్బంది పడకుండా వారి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించాలనే ముఖ్యమంత్రి జగన్ సంకల్పం.. సురక్ష కార్యక్రమం ద్వారా నెరవేరిందనీ అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలని, అందుకోసం వారికెలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఆలోచనతో, పూర్తి నిబద్ధత, అంకితభావంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జూన్ 23న ప్రారంభించిన జగనన్న సురక్ష అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చిందన్నారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను, ఇతర సేవలను యుద్ధప్రాతిపదికన ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే అందిస్తూ కొనసాగిందన్నారు.

జులై 15 తేదీ నుంచి 31 వరకు.. అంటే 30 రోజులపాటు YSRCP ప్రభుత్వం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందనీ అన్నారు.

ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ బాబాల శ్రీనివాస్ రావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబెర్ కంటిపాము కామేశ్వరి,కార్పొరేటర్లు కె. అనిల్ కుమార్ రాజు,కె వి యన్ శశికళ,ఆళ్ళ లీలావతి & శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,కె.పి రత్నాకర్, డైరెక్టర్లు పైడి శ్రీను,రాయుడు శ్రీను,నూకరాజు,గంగామహేష్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఈ-క్రాప్ జరగాలి

గరివిడి: శతశాతం ఈ క్రాప్ నమోదు చేయాలని, సచివాలయ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. గరివిడి మండలంలో ఆయన గురువారం పర్యటించారు. గెడ్డవుపలస గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. పరి ఉబాలపై ఆరా తీశారు. ఎరువుల నిల్వలు, ఈ క్రాప్, రీ సర్వే, విత్తనాల సరఫరా, నీటి వనరులు తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈ క్రాప్ నమోదు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వెబ్‌లాండ్‌లో నమోదు కాని భూములపై ప్రశ్నించారు. వేసిన ప్రతీ పంటా ఇ క్రాప్ జరగాలని, అత్యంత పారదర్శకంగా, ఖచ్చితంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని జెసి ఆదేశించారు. ఈ పర్యటనలో తాశిల్దార్ తాడ్డి గోవింద, వ్యవసాయశాఖ ఎడి కోటేశ్వర్రావు, మండల వ్యవసాయాధికారి రమునాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టిపిసి కార్మికులకు డస్ట్ అలవెన్స్ 2,350 రూ చెల్లించాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ సింహాద్రి ఎన్టిపిసి లో డస్ట్ అలవెన్స్అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ, బి.ఎం.ఎస్, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఎన్టిపిసి సింహాద్రి మెయిన్ గేట్ వద్ద గురువారం అందోళన నిర్వహించారు.అనంతరం ఎన్టిపిసి ప్రధాన ద్వారం నుండి పరిపాలన భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అగ్రిమెంట్ వెంటనే చేయాలని కార్మిక సమస్యలు పరిష్కరించాలని వైద్య పరీక్షలు పేరుతో వేధింపుల ఆపాలని ఎన్టిపిసి లోగో తో కూడిన ఐడి కార్డులు ఇవ్వాలని నినాదాలు చేశారు. భారీ ఎత్తున జరిగిన అందోళనకు పరవాడ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్మిక నేతలు మాట్లాడుతూ ఎన్టిపిసి యాజమాన్యం మొండిగా నిర్లక్ష్యంగా రెండు సంవత్సరాలుగా కార్మికులకు ఇవ్వాల్సిన డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేయకపోవడం దుర్మార్గం అన్నారు

2350 చెల్లిస్తామని చెప్పి నేటికీ అగ్రిమెంట్ చేయకుండా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. మహారత్న పరిక్రమగా ఉన్న ఎన్టిపిసి లో కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని మండిపడ్డారు. ఎన్టిపిసి కార్మికులు చేపడుతున్న సమ్మె విజయవంతం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని కార్మిక నేతలు యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి జి పెంటారెడ్డి ,ఎల్ కంటి రెడ్డి ,కే రెడ్డి, బి ఎం ఎస్ నాయకులు బొట్ట రమణ, సిఐటియు ప్రధాన కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ, పి పాతి నాయుడు, గోవిందరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సాధన చేస్తే సాధ్యం కానిది లేదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిత్యం క్రమపద్ధతిలో సాధన చేస్తే సాధ్యం కానిది లేదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఏయూ ఆలుమ్ని సమావేశ మందిరంలో ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విదేశి విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు, అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆంగ్ల సామధ్య పరీక్షల్లో సాధించే మార్కులు ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌పై ఎంతో ప్రభావం చూపుతాయని పలు ఉదాహరణలతో వివరించారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించాలంలే ఆరు నెలల కాలం కష్టపడాలని తెలిపారు. ఇతరులతో పోల్చుకోవడం మానివేయాలనీ, మన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం అమెరికా విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య అవకాశాలు, ప్రవేశాల విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విండ్ బాల్ క్రికెట్ పోటీల గోడపత్రిక ఆవిష్కరించిన బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగారావు

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగారావు క్యాంపు కార్యాలయంలో శ్రీ పోలమాంబ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విండ్ బాల్ క్రికెట్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో బాగంగా స్వతంత్రం వచ్చి 75 సం.లు పూర్తి అయిన సందర్భంగా శ్రీ పోలమాంబ యూత్ గొంతనవానిపాలెం వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విండుబాల్ క్రికెట్ పోటీలు ఆగస్టు 12 నుంచి 15వ తేదీ వరకు ఆదర్శ గ్రౌండ్ లో జరగనున్నాయని అన్నారు మొదటి స్థానంలో గెలుపొందిన వారికి ఇరవై వేల నగదు ట్రోఫీ, రెండవ స్థానంలో గెలుపొందిన వారికి 12000 నగదు ట్రోఫీ మూడో స్థానంలో గెలుపొందిన వారికి ఎనిమి వేల రూపాయల నగదు బహుమతులు అందజేస్తారని తెలిపారు . ఆగస్టు 15 న రక్తదాన శిబిరం ,వైద్య శిబిరం ,దంత పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయకులు మజ్జి.జగదీష్,గొంతిన .సురేష్ రెడ్డి, గొంతిన అశోక్ , సందీప్ , సంతోష్,సాయికుమార్,ప్రసాద్,రామకృష్ణ ,ద్వారపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

కష్టాల్లో ఉన్న తోటి అభిమానిని ఆదుకున్న వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎలమంచిలి నియోజకవర్గ తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన ఎక్కరి వెంకటేష్ ఏరాభిమాని మళ్ల శివనాయుడు ఆపరేషన్ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. వెంకటేష్ అభిమాని అయిన శివ నాయుడు .ఆర్థికపరమైన ఇబ్బందులవలన గల్ఫ్ దేశానికి పనికి వెళ్ళాడు..ఆయన పెద్దకొడుకు కి శనివారం ఏపరితమైన కడుపు నొప్పి రావడం వలన అనకాపల్లి లో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్య పరీక్షల నిమిత్తం జాయిన్ చేశారు.పరీక్షించిన వైద్యులు రెండు సర్జరీలు అవసరం అవుతాయి అన్నారు..భరిదైన వైద్యం చేసుకునే స్తొమత లేకపోవడం తో తన ఇబ్బందిని అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ టీం దృష్టికి తీసుకువెళ్లగ.వెంటనే సంస్థ వ్యవస్థాపకుడు పి.చందు ఆధ్వర్యంలో టీం సభ్యులు 40,000 రూపాయలు సేకరించారు..ఆ మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు పి.చందు,పలివెల రాంబాబు, గొంతిన వెంకట్ ,రాయి వెంకటరమణ,సోమేశ్,మడగల నరసింగరావు తదితరులు వారి కుటుంబానికి అందజేశారు..గ్రూప్ సభ్యుల్లో ఎవరు ఇబ్బంది పడిన అదుకోవడానికి హెల్పింగ్ హాండ్స్ సిద్ధంగా ఉందని,..వీటి తో పాటు మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడంలో అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ టీం ఎప్పుడు ముందు ఉంటుందని వ్యవస్థాపకుడు పి.చందు అన్నారు.

వైకాపా నేత రత్నాకర్ కు స్వాగతం తెలిపిన అభిమానులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): యూరప్ విహారయాత్ర ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన అనకాపల్లి వైస్‌ఆర్సిపి పార్లమెంట్ పరిశీలకులు, దాడి విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్ కి అభిమానులు స్వాగతం పలికారు.

ఇటీవల రత్నాకర్ సతీసమేతంగా యూరప్ కంట్రీస్ విహారయాత్రకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కోటిపల్లి జేజిబాబు, అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం జాయింట్ సెక్రెటరీ బిస్కెట్ కృష్ణప్పారావు, కోటిపల్లి శ్రీను,తణుకు రవి, దొడ్డి రమణ, రేవాక ఇంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు..

87వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో నిర్వాసిత కాలనీలో కణితి కళింగపేది లో వరద నీటి కాలువ , రజకుల వీధి వద్ద ప్రధాన కాలువ, గణేష్ నగర్ లో క్రాస్ కల్వర్ట్ నిర్మాణపు పనులు కొరకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అధితులు మాట్లాడుతూ వార్డు సమస్యల కోసం తన ఎప్పుడు కృషి చేసి అభివృద్ధి లో పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, కణితి నాగేశ్వరరావు, కణితి ఈశ్వరరావు , దుర్గపు రాజేంద్రప్రసాద్,బొడ్డ సన్యాసి, పల్లె అప్పారావు,శాంతరావు,భాగ్యలక్ష్మి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యే తక్షణమే ప్రకటనకు ఖండన రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసనను తట్టుకోలేక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మీద, కార్మిక సంఘాలపైన అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం తీవ్ర ప్రతిదాడికి దిగింది. అసత్యాలకు, తప్పుడు ప్రచారానికి పూనుకున్నది. దిగుమతి చేస్తున్న స్టీల్‌ప్లాంట్ యొక్క బొగ్గును, నున్నపురాయిని ప్లాంట్‌కి ఎలాంటి అంతరాయం లేకుండా అందిస్తున్నామని నిందారోపణలకు దిగజారింది. ఈ దుర్మార్గ ప్రచారాన్ని సిపిఐ(ఎం) విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ తప్పుడు ప్రచారాన్ని ఏడనాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అదానీ తప్పుడు ప్రకటనపై స్పందించి ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే అదానీ పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి కలిగిస్తున్న ఆటంకాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

కేంద్రంలోని బిజెపి అండతో అదానీ యాజమాన్యం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు కలగజేస్తున్నది. ఇది పెద్ద కుట్రగా సిపిఐ(ఎం) భావిస్తున్నది. వాస్తవంగా బకాయిల పేర బొగ్గును దిగుమతి చేయకపోవడం, దిగుమతిచేసిన బొగ్గును కన్వేరు బెల్టుల ద్వారా స్టీల్‌ప్లాంట్‌కి సకాలంలో చేరవేయకుండా దురుద్దేశ్యంతో తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నది. గంగవరం పోర్టుతో విశాఖ స్టీల్‌ప్లాంట్ దిగుమతులు, సరఫరాపై చేసుకున్న ఒప్పందం 2026 వరకు అమలులో ఉంది. ఈ ఒప్పందాన్ని

ఉల్లంఘించి ఏకపక్షంగా ఛార్జీలరేటును భారీగా పెంచి కట్టమంటున్నది. దీనివల్ల స్టీల్‌ప్లాంట్‌పై ఏడాదికి 75 కోట్ల రూపాయిలు అదనపు భారం పడింది. పాత బకాయిలు పేర మరో 14కోట్లు ప్లాంట్‌పై బలవంతంగా రుద్దింది. యివన్నీ చెల్లించటం లేదనే నెపానికి పూనుకున్నారు.

పోర్టులోని నిర్వాశిత కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం వాస్తవం కాదా?15 ఏళ్ళు సర్వీసు అయిన నేటికి 3700బేసిక్ నిజం కాదా? కార్మిక హక్కులు అమలు చేయకుండా కార్మికుల తొలగింపు నిత్యకృత్యం కాదా ? కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేయడం లేదా? గంగవరం పోర్టు సర్వీస్‌సను అడ్డం పెట్టుకొని షాప్స్ అండ్ ఎస్టాబ్లిషిమెంట్ పేర కార్మికులను నిలువు దోపిడీ చేయడంలేదా? యివన్ని వచ్చి వాస్తవాలు. ఇప్పటికైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలి. స్టీల్‌ప్లాంట్‌కి బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు సృష్టించకండి. పోర్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించండి.

బాలింతలకు సంపూర్ణ పోషక కిట్లు అందజేసిన రాఘవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తల్లి బిడ్డలు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాలింతలకు, గర్భిణీలకు ఇంట వద్దకే పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నారని జీవీఎంసీ 84వ వార్డు ఇంచార్జ్ కొరుకొండ రాఘవ అన్నారు. గురువారం 84 వ వార్డు పరిధిలోని కోటని ఏధి గొల్ల వీధి పిల్ల వారి దొడ్డి అంగన్వాడి కేంద్రాల్లో 30 మంది గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ పోషక కిట్లను రాఘవ అందజేశారు. 3 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు అర కేజీ పామాయిల్ 13 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు రెండు కేజీల చొప్పి పిండి కేజీ అటుకులు పావు కేజీ బెల్లం పావు కేజీ వేరుశెనగ చెక్కిలు పావు కేజీ ఖర్జూరం, రెండవ విడత 16,17 తేదీల్లో 12 గుడ్లు రెండున్నర లీటర్ల పాలు ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రభావతి, సూపర్వైజర్ కే లక్ష్మి వైసిపి నాయకులు. కోట్నీ శ్రీనివాసరావు, కేతిరెడ్డి ప్రసాద్, కే నాగరాజు, అంగన్వాడి టీచర్లు కే నాగ సంతోష్, ఎస్ విజయలక్ష్మి, పి మాలతి,

ఏఎన్ఎం శ్రావణి, ఎమ్మెస్ ఓ మాలతి, అంగన్వాడి సిబ్బంది తద్దెలు పాల్గొన్నారు

163 అంగన్‌వాడీ కేంద్రాలలో ఇంటికే రేషన్ పంపిణీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కిట్లు లబ్ధిదారులకు పంపిణీ ఈరోజు 41 వార్డు 163 అంగన్వాడీ కేంద్రాలో గర్భిణులు, బాలింతలకిచ్చే సంపూర్ణ పోషణ ఇంటికే రేషన్ (టేక్ హోం రేషన్) కార్యక్రమాన్ని 41 వార్డు వైకాపా ఇన్చార్జ గోడి వెంకట్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సత్యవతి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గోడి వెంకట్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం 163 అంగన్వాడీ కేంద్రాలో గర్భిణులు బాలింతలకు సంపూర్ణ పోషణ పథకం కిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాల కోసం సంపూర్ణ పోషణ కిట్లు బాలింతలకు గర్భిణులకు ఎంతో ఉపయోగం అని అన్నారు అలాగే డైరెక్షన్ కింద అందించే సరుకులు నాణ్యతపై నిరంతరం అంగన్వాడీ సహాయకులు చూసుకుని సంబంధిత అధికారులు తెలియచేయాలని ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య కార్యదర్శి మరియు వాలంటీర్ పాల్గొన్నారు.

కెజిహెచ్ లో ఎక్సరే ఫిల్మ్‌లు అందుబాటులో వుంచాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర సామాన్య ప్రజల సంజీవిని విశాఖ కెజిహెచ్. నిరంతరం కొన్ని వందల మంది రోగులు, ప్రమాదాలకు గురైన వారు కెజిహెచ్‌కు వైద్యం కోసం వస్తున్నారు. కెజిహెచ్ విభాగాలలో ఒక ముఖ్యమైనది ఎక్సరే విభాగం. ఇందులో రోగులకు ఎక్సరేలు తీసిన తరువాత ఫిల్మ్ ఇవ్వడంలేదని ఆందోళన చెందుతున్నారు. ఫిల్మ్ బదులు రోగుల స్మార్ట్ ఫోన్‌లో పొటోలు తీసుకొని వైద్యులకు చూపించమంటున్నారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల్లో అత్యధికులు పేదలు. నిరక్షరాస్యులు. ఎంతమంది స్మార్ట్ ఫోన్ కొనగలరు. ఎందరు ఉపయోగించగలరు. స్మార్ట్ ఫోన్లు లేని రోగుల పరిస్థితి ఏమిటి ! ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన కెజిహెచ్‌లో ఎక్సరే ఫిల్మ్‌లు అందుబాటులో లేకపోవడం పేదల వైద్యం ఎడల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమిది. ఈ నిర్లక్ష్యాన్ని వెంటనే విడనాడి కెజిహెచ్‌లో ఎక్సరే ఫిల్మ్‌లు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కెజిహెచ్ ఉన్నతాధికారులను సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. వీటితోపాటు కెజిహెచ్‌లో మౌళిక సదుపాయాలు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి. అన్ని రకాల వ్యాధులకు మందులు పూర్తిగా కెజిహెచ్‌లో అందించాలి. పేదలు బయట మందులు కొనుకొనే పరిస్థితిని నివారించాలి. కెజిహెచ్‌లో ఖాళీగా వున్న వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీచేయాలి. పెరుగుతున్న రోగుల సంఖ్యకు తగ్గట్లు వైద్యులను సిబ్బందిని పెంచాలి. కెజిహెచ్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, కాంట్రాక్టు సిబ్బందికి చట్టపరమైన వేతనాలు, సదుపాయాలు సకాలంలో జీతాలు అందించే చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం హెచ్చరిస్తున్నది.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పార్వతీపురం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రాజెక్టు అధికారి గురువారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో లభ్యంగా ఉన్న మందులు, సౌకర్యాలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తులతో మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవలు పట్ల ఆరా తీశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. వర్షా కాలం ప్రారంభం అయిందని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ కేసులు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. దోమ తెరలు వినియోగించడం పట్ల ఎక్కువ దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ఫ్యామిలి డాక్టర్ సందర్శనలు పక్కగా జరగాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో నితంగా పరిశీలించి నమోదు అవుతున్న వ్యాధుల వివరాలు పక్కగా రికార్డు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సిడి, ఎన్ సిడి సర్వే నిర్వహణలో ప్రజల జీవన విధానం, ఏర్పడుతున్న సమస్యలు వివరించాలని ఆయన సూచించారు. మధుమేహం, బ్లడ్ ప్రెషర్ వంటి వ్యాధుల పట్ల తగు సూచనలు చేయాలని ఆయన చెప్పారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం ప్రాధాన్యతతో పరిశీలించాలని, హై రిస్క్ గర్భిణీలు ఉంటే తగు మందస్తు సూచనలు చేయాలని ఆయన అన్నారు. మాతా శిశు మరణాలు ఎక్కడా సంభవించ రాదని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య అధికారి తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ మేనేజర్, తూర్పు కోస్తా రైల్వే, రాజమండ్రి
వారిచే కుంచుకుంటూ పనులకుగాను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నందు ప్రచురించబడినది.

టెండరు నోటీసు నెం. వి(సిగ్నల్స్)/ఆదిలాబాద్/ఆదిలాబాద్/20/2023 తేదీ. 31.07.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా సంస్థలను ఎమర్షగా సూచించుట నిమిత్తం తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండరు నెం. : ఈ-12-సెంట్రల్-జిజిడీ-2023 పని పేరు: జీనోన్ బ్యాటాస్ డిపో వద్ద 50టంలం గాజీ గర్డ్ క్రేనును కుక్కుడగల యంత్రాలతో కలపడిన పెట్రో బ్యాటాస్ సరఫరా మరియు నెట్టబడ్డ మరియు యంత్రమును దాన్ని బాగు పెంచడుపుకునే బ్యాటన్ పేర్లతోటి లోడింగ్ చేయుట. టెండరు విలువ: (రూ): 22845591/-, ధరావతు: (రూ): 1292300/- పూర్తి చేయు కాలము: 36 (మూడు, ఆరు) నెలలు మూసివేయు తేది : 21/08/2023

క్ర.సం.: 02 టెండరు నెం. : ఈ-20-జెఇ-జిజిడీ-2023 పని పేరు: జిజిడీ డివిజన్ కింద కోటి-చందోలి(వి)-పరిధిలో సుంచంగి నదిపై 37.550 కి.మి. వారధులు క్రిస్టల్ జీయింలను పీడీ స్క్రీనింగ్ చేయుట. టెండరు విలువ: (రూ): 92,85,394/-, ధరావతు: (రూ): 185707/- పూర్తి చేయు కాలము: 06 (ఆరు) నెలలు మూసివేయు తేది : 21/08/2023

క్ర.సం.: 03 టెండరు నెం. : ఈ-16-వార్క్-జిజిడీ-2023 పని పేరు: ఎడిఆర్(ఎస్ఎండి బదీ డివిజన్- కాకినాడ పోర్టు కాకినాడలో క్రిష్ణపట్నం 6వరకు పెం. 2407 (కిలోమీటర్.2x3.65వంతెన్) మరియు ప్రతిపాదన 224.40మం 66 టన్నుల బాక్స్ గర్డర్ వారధిలో టెండరు విలువ: (రూ): 9262126/-, ధరావతు: (రూ): 185300/- పూర్తి చేయు కాలము: 06 (ఆరు) నెలలు మూసివేయు తేది : 21/08/2023

టెండరు నోటీసు నెం. వి(సిగ్నల్స్)/ఆదిలాబాద్/ఆదిలాబాద్/21/2023 తేదీ. 01.08.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా సంస్థలను ఎమర్షగా సూచించుట నిమిత్తం తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండరు నెం. : ఈ-38-జెఇ-జిజిడీ-2023 పని పేరు: విజయవాడ-లోపునిని యొక్క సుబ్రావేలి బ్రదారుల కొరకు 15 పడకల బారక్ లాబాయిషేన్ ఫ్రీప్రచార్, టాయిలెట్లతో పనిత ప్రత్యామిదత నిర్మాణము. టెండరు విలువ: (రూ): 6508206/-, ధరావతు: (రూ): 130200/- పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు మూసివేయుతే తేది : 09/08/2023

క్ర.సం.: 02 టెండరు నెం. : ఈ-39-జెఇ-జిజిడీ-2023 పని పేరు: ఎన్ఎఫ్-1: ఎన్-ఎస్ఇ4/సనుకు/జిజిడీ పెట్రోలో జిజిడీ, కేబు మరియు ఆప్టికల్ ఫైబర్ వద్ద కిర్రగ్గు ఎన్ఓడీలను మరియు కిర్రగ్గులను మరియు ఫ్రీ ప్రక్షణ కొలుపుకుంటుంది చేయుట. ఎస్ఎఫ్ 22 చేయుట బదులోఎం 3కిర్రా : ఎస్ఎఫ్4ఈ/సనుకు/బదులోఎం 3కిర్రా యందు భవుతరం (బదులోఎం, భవుతరం లోపో (బదులోఎం) ఆకిలిచ్ (రెజిలిచ్), కైకలూరు (కేకేంతో) కర్నూలూర్ (ఎస్ఎస్) & తణుకు (టీఎకెయు) వద్ద ఎన్ఓడలు మరియు సీకేఎంను మరమ్మత్తులు. టెండరు విలువ: (రూ): 1594536/-, ధరావతు: (రూ) 229700/- పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది : 16/08/2023

కిక్కొచ్చిన టెండరులను పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఫిబ్రవరి సవరణలు/ మార్పులు చేయుటకోసమే తెలుపుతోటకు కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిగా హామంపబడినది

దీపజనల్ రైల్వే మేనేజర్ (సనులు), విజయవాడ

టెండరు నోటీసు నెం. వి/(ఇ4.221/ఇఎంఎస్/ఆదీపీ/369/23-24/12 తేదీ. 02.08.2023

దిగువ తెలిపిన పనుల కొరకు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి ఈ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

క్ర.సం.: 01 టెండరు నెం. & తేదీ.: వి/ఇ4.221/ఇఎంఎస్/ఆదీపీ/ఆదీపీ/369, తేదీ.02.08.2023పని వివరం : రుజ్జుంబాక లోకోమోటివ్‌ల రిజిలుగ/బదులు టైపు క్రేన్ లగ్గింగ్ కలుపబడి కిన్నర్లతో క్రేన్ లగ్గింగ్‌ను మార్పు చేయుట. సంఖ్య : 06 లోకో పేర్లు. అంచనా విలువ: (రూ): 1,07,56,735.51 జిఎస్ టిసహా(రూ): 2,03,809 టెండరు పొరుల వెల (రూ): రూ. ఒప్పందం కాలం: 06 నెలలు తెరచు మరియు మూసివేయు తేది & సమయం : 31.08.2023 గం. 15.00లకు & 31.08.2023 గం. 15.15లకు

ఆర్థ్ కాలపరిమితి : టెండరు తెరచు తేదీ నుండి 63 రోజులు. మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ద్వారా టెండరు డాక్యుమెంట్లు సమర్పించవలెను.

ఎస్ఆర్. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, తూర్పు కోస్తా రైల్వే, లాలాగూడ.

A1212 సికింద్రాబాద్

టెండరు పూరణలు/సమాచారం/ టెండర్లలో, మరియు టెండరు డాక్యుమెంట్లు మా వెబ్‌సైట్‌లో కొరకు సెర్చింగ్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

అర్హులైన వారందరికి ఇళ్లస్థలాలు పట్టాలు పంపిణీ:దొరబాబు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సామర్లకోటలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లేఅవుట్లలో త్వరలో జరిగే సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనేందుకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జిల్లా పర్యటన ఖరారైనట్లు సమాచారం అందిందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సన్నద్ధత కార్యక్రమాల్లో భాగంగా గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి దవులూరి దొరబాబు.. సామర్లకోట అర్హులు లబ్ధిదారులకు కేటాయించిన ఈటీసీ లేఅవుట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు.

లేఅవుట్‌లో పూర్తయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, రహదారులు, డ్రెయిన్లు, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై గృహ నిర్మాణం, రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. సమావేశం అనంతరం లేఅవుట్ సమీపంలోని కళాశాలలోని హెలిప్యాడ్‌తో పాటు వివిధ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దవులూరి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాల పట్టాలు అందించడం జరిగిందని.. 17 వేల జగనన్న కాలనీల్లో 20 లక్షల 80 వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దాదాపు ఆరు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయి.. గృహ ప్రవేశాలు చేస్తున్నారని వివరించారు.

కులం, మతం, రాజకీయం తదితరాల ప్రమేయం లేకుండా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు, ఇళ్ల మంజూరు చేసినట్లు దవులూరి దొరబాబు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ ఆర్‌డీవో ఎన్‌వీపీ సత్యనారాయణ, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ డీఎల్‌డీవో పి.నారాయణమూర్తి, గృహ నిర్మాణం, మునిసిపల్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

మణిపూర్ మారణకాండపై ప్రజాసంఘాల నిరసన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): మణిపూర్ మారణకాండకు నిరసనగా కాకినాడ భానుగుడి సెంటర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కాగడాల ప్రదర్శనతో ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబి రాణి, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు తదితరులు మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసీలు, మహిళలపై జరిగిన మారణకాండ, అత్యాచారాలు ప్రపంచం ముందు భారతదేశం తలపంచుకునేలా చేసాయన్నారు. మణిపూర్ ఘటనలకు కేంద్ర మరియు మణిపూర్ రాష్ట్ర పాలకులైన బిజెపి నేతలే బాధ్యత వహించాలన్నారు.

ఆ రాష్ట్రంలో జరిగిన దారుణాలను అరికట్టకుండా, ఇంటర్నెట్ బంద్ చేసారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ఘటన జరిగిన 78 రోజుల తర్వాత ప్రధాని స్పందన చూస్తుంటే అధికార పక్ష అండతోనే దాడులు జరిగాయనే అనుమానం కలుగుతుందన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

జన విజ్ఞాన వేదిక నాయకులు యు. సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగ సూరిబాబు లు మాట్లాడుతూ ప్రధాని మోడీ మొనలి కన్నీరు అపి మణిపూర్ లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదివాసీలకు మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యం వాదులంతా మణిపూర్ మారణకాండను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ, పెన్షనర్స్ తదితర ప్రజా సంఘాల నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, చంద్రమళ్ళ పద్మ నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకట రమణ, పద్మ కె. దుర్గా ప్రసాద్, రామకృష్ణ, ఈశ్వరరావు, బివివి సత్యనారాయణ, దుంపల ప్రసాద్, శ్రీహరి, రాణి, పాలిక రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ కిట్‌లు పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టి.స్.ర్ కళ్యాణ మండపంలో గాజువాక నియోజ కవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గారి సమక్షంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ (టేక్ హం రేషన్) పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో బాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి.

అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి నాగిరెడ్డి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలను కేవలం ఇంటికి పరిమితం చేసి ఓటు బ్యాంకు గానే చూస్తే పాదయాత్ర లో వారి సాదక బాదలు తెలుసుకొని నేను విన్నాను మీకు ఉన్నాను అని ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగం లో అంబేద్కర్ పొందు పరిచిన మహిళా రిజర్వేషన్ ప్రకారం చట్ట సభల్లో అయితే నేమి గ్రామీణ మున్సిపల్ ప్రాంతాల్లో పదవుల్లో మహిళలకు పెద్ద పీట వేయడంతో పాటు జగనన్న చేయూత ,జగనన్న అసరా, మహిళలు రక్షణ కై దిశ ఇలా ఎన్నో సంస్కరణలు చేసి మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి లో ఎదిగేలా చేసి మహిళలే మహారాణులు అనేలా చెప్పుకునేలా వారికి తగిన గుర్తింపు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారే అని, అంతేకాక గర్భిణీ స్త్రీలు కు బాలింతలకు ఇచ్చే వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్టు లను గతంలో అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తే గర్భిణీ స్త్రీలు బాలింతల పరిస్థితి ని అర్థం చేసుకుని ఇప్పుడు అంగన్వాడీ టీచర్లు ద్వారా నేరుగా గర్భిణీ స్త్రీలు ఇంటికి వెళ్ళి అందించేలా టేక్ హం రేషన్ కార్యక్రమం చేపట్టడం చాలా హర్షాంచదగ్గ విషయం అని అన్నారు,అంగన్వాడీ టీచర్లు ప్రతీ గర్భిణీ స్త్రీలు ఇంటికి వెళ్ళి రేషన్ అందించడం తో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశిస్తూ మాట్లాడారు.

అనంతరం గాజువాక నియోజకవర్గం పరిధిలో గల గర్భిణీ స్త్రీలు కు బాలింతలు కు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ లను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గారు, ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి గారు చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి గారు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం గారు, డీసీఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి గారు,మార్తపూడి పరదేశి, జివిరమన,బోడ్డ గోవిందు, దొడ్డి రమణ, వెంపడ అప్పారావు,దాడి నూకరాజు, మల్లా కుమార్,మంగరాజు,ఉమ్మి ఈశ్వరి, రామలక్ష్మి,మరియు ప్రభుత్వ అధికారులు, గర్భిణీ స్త్రీలు,భాలితలు పాల్గొన్నారు.

అణుకులో పాఠశాల ఏర్పాటుపై హర్షం

రహదారి, మౌళిక సదుపాయాలు కల్పించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కోటపురట్ల మండలం గొట్టివాడ పంచాయితీ అణుకు గిరిజనులు పాఠశాల ఏర్పాటు చేయాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని 28 రోజులుగా చేస్తున్న రిలే దీక్షలకు ప్రభుత్వం స్పందించి ఎస్ఆర్ఎస్‌టిసి స్కూల్ మంజూరు చేయడం పట్ల సిపిఎం హర్షం వ్యక్తం చేసింది. అణుకులో పాటు బుద్దేడపాడు, ముత్రాసు కాలనీ, పిళురిగిడ్డకు ఎస్ఆర్ఎస్‌టిసి స్కూల్స్ మంజూరు చేయడాన్ని స్వాగతించింది. అణుకులో తక్కణమే పాఠశాల ప్రారంభించడంతో పాటు, రహదారి సౌకర్యాన్ని కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. అణుకు గిరిజన పిటిజలకు వెంటనే అంత్యోదయ కార్డులు, ఇల్లులేని వారికి జగనన్న గృహాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. గిరిజనులకు ప్రాథమిక వైద్యం అందించేందుకు, అవగాహన కల్పించేందుకు ఆశ వర్కర్‌ను నియమించాలన్నారు. అణుకు గిరిజనులు చేపడుతున్న దీక్షలపై ప్రభుత్వం యంత్రాంగం, ఎంపి, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీడీపీ నాయకులకు 'చంద్రబాబు మార్క్' న్యాయం?

ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. సత్తెనపల్లి నియోజకవర్గానికి పార్టీ ఇన్ ఛార్జిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. దీంతో ఆయన నియోజకవర్గంలో పనిచేసుకుంటున్నారు. కానీ అప్పటికే తెలుగుదేశం పార్టీ తరపున అక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోడెల శివరామ్ (మాజీ మంత్రి కోడెల శివప్రసాద్ తనయుడు) అధిష్ఠానానికి ఎదురుతిరిగారు.

పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొనడంలేదంటూ 16 మంది నాయకులకు టీడీపీ అధిష్ఠానం నోటీసులు జారీచేసింది. వీరంతా శివరాం అనుచరులే. దీన్ని ఇప్పుడు రగడ జరుగుతోంది. 40 సంవత్సరాల నుంచి పార్టీకి కొమ్ముకాస్తూ అండగా నిలబడ్డామని, కానీ చంద్రబాబునాయుడి నుంచి తమకు దక్కిన బహుమానం నోటీసులంటూ వారంతా మండిపడుతున్నారు. అంతేకాదు.. పల్నాడు జిల్లాలో లోకేష్ యువగళం పాదయాత్ర జరుగుతున్న తరుణంలోనే ఈ నోటీసులు జారీ అవడం గమనార్హం.

కొన్ని దశాబ్దాలుగా పార్టీ అభ్యున్నతికి కష్టపడ్డామని, పార్టీకోసం పనిచేసినవారికి లభించే గౌరవం ఇదేనా? అని అక్కడి నాయకులు ప్రశ్నిస్తున్నారు. గతంలో కన్నా లక్ష్మీనారాయణతో సుదీర్ఘకాలం పోరాడామని, ఆయనవల్ల కేసులతో ఎంతో ఇబ్బంది పడ్డామని శివరామ్ వర్గం చెబుతోంది. ఇప్పుడు పార్టీలోకి వచ్చారని తీసుకొని తమపై బలవంతంగా రుద్దుతారా? అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబును కలవడానికి శివరాం ప్రయత్నిస్తున్నప్పటికీ ఆయనకు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడంలేదని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

నోటీసులందుకున్న నాయకులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడతారనే ప్రచారం జరిగినప్పటికీ అది జరగలేదు. పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని, అలా కాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులే పార్టీకి బలమనే భావనలో చంద్రబాబు ఉన్నారని, ఆ భావన నుంచి బాబు బయటపడితేనే టీడీపీకి మనుగడ ఉంటుందని కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు. చంద్రబాబుతోపాటు పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీపీ ఆంజనేయులుపై విమర్శలు వస్తున్నాయి.

ఐపిఆర్‌పై ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐపిఆర్‌పై వారం రోజుల ఆన్‌లైన్ శిక్షణ తరగతులను ఆగష్టు 21 నుంచి 26 వతేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అండర్ స్టాండింగ్ పేటెంట్స్ సిస్టమ్స్ ఇన్ ఇండియా అంశంపై వారం రోజుల ఆన్‌లైన్ కోర్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ హెచ్.పురుషోత్తం, ఐపిఆర్ ఆటార్నీ యు.అశోక్ హేమంత్, సిఐపిఆర్ డాక్టర్ డి.హరిత తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల సమన్వయకర్త ఆచార్య హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఐఐటి-జోధ్‌పూర్ అడ్జంక్ట్ ప్రొఫెసర్ ప్రబుధ గంగూలీ కీలకోపన్యాసం చేస్తారన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, స్టార్టప్‌లు స్థాపించే వారికి ఈ కోర్సు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాలను ఏయూ వెబ్‌సైట్ నుంచి, 9599229217 నంబర్ల నుంచి పొందవచ్చునన్నారు.

90 అడుగులకు రోడ్డు విస్తరణ అంగీకారం తెలుపుతూ నిరభ్యంతర పత్రాలు అందజేత

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు విస్తరణను 90 అడుగులకు అంగీకరిస్తూ గురువారం భవన యాజమానులు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు నిరభ్యంతర పత్రాలు అందజేశారు. గురువారం ఎమ్మెల్యే నర్సీపట్నం మెయిన్ రోడ్‌లో పర్యటించి భవన యాజమానులను కలిసి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. రోడ్డు విస్తరణ జరిగితే మీ ఆస్తి విలువ కూడా పెరుగుతుందని చెప్పారు. మెయిన్ రోడ్డులో నిత్యం రద్దీగా ఉంటుందని ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారను. గత పాలకులు 120 అడుగుల రోడ్డు విస్తరణకు మార్కింగ్ ఇస్తే ప్రజలు, భవన యాజమానులు కోరిక మేరకు 30 అడుగులు తగ్గించి 90 అడుగులకు రోడ్డు విస్తరణ ప్రక్రియ చేపట్టాలని ముందుకు వెళుతున్నానని చెప్పారు. భవన యాజమానులు సహకరించి రోడ్డు విస్తరణలో తనకు అండగా నిలవాలని స్వయంగా కోరారు. ఈ సందర్భంగా చాలా మంది భవన యాజమానులు స్వయంగా ఎమ్మెల్యేకు అంగీకార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, నర్సీపట్నం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏకా శివ, మామిడి శ్రీను, లగుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీచ్ రోడ్డులోని అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బీచ్ రోడ్ లోని అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను, జ్ఞానాపురం, కంచరపాలెం, ఎన్ఏడి, గోపాలపట్నం, పేపరుంట, సింహాచలం, బిఆర్టిఎస్ రోడ్ తదితర ప్రాంతాలలోని జంక్షన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రహరీ ఆకర్షణీయంగా రంగులతో తీర్చిదిద్దాలని, స్విమ్మింగ్ పూల్ అంతర్భాగంలోని రోడ్లు పూర్తిచేయాలని, పిల్లల ఈత కొలను యొక్క పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహ ఇంజనీర్లు సుధాకర్ ను ఆదేశించారు.

అనంతరం నగరంలోని పలు జంక్షన్లను పరిశీలించి ప్రతి జంక్షన్లోనూ పారిశుధ్యం అధ్వానంగా ఉందని, రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలు, వ్యర్థాలు అధికంగా ఉన్నాయని, వెంటనే పారిశుధ్య కార్మికులచే పూర్తిస్థాయిలో వాటిని తొలగించాలని సంబంధిత అధికారుల వాకి టాకీ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

రైతు సంక్షేమమే మా ధ్యేయం వ్యవసాయ అధికారి చిరంజీవి

నర్సీపట్నం రూరల్/మాకవరపాలెం, (విశాఖ సమాచారమ్): రైతులకు సక్రమంగా సమయానికి విత్తనాలు క్రమిసంహారక మందులు అందజేస్తున్నామని,మండల వ్యవసాయ శాఖ అధికారి సిహ్చ్.చిరంజీవి తెలిపారు మండల పరిధి లో ఉన్న రైతు బరోసా కేంద్రం లో సక్రమంగా నిర్వహిస్తున్నాం అని అంతే కాకుండా ఈ ఏడాది 980 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరా చేశాం అని ప్రస్తుతానికి రైతులకు అందుబాటులో మ వద్ద క్రిమిసంహారక మందులు డిఏపి, పొటాష్ యూరియా లాంటి ఎరువుల అందుబాటులో ఉన్నాయి అని వాటిని రైతులు సమయాన్ని బట్ట వినియోగించుకోవాలని కోరారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంది సేవ చేస్తాం అని ఏటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

96గ్రామాల్లో జగనన్నపాలవెల్లువ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో తొలి దశలో ఆగస్టు 3వ తేదీ, గురువారం నుంచి ఎనిమిది మండలాల పరిధిలో 96 గ్రామాల్లో జగనన్న పాల వెల్లువ కింద అమూల్ డెయిరీకి పాల సేకరణ ప్రారంభమైందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. పాల వెల్లువ కార్యక్రమం ప్రారంభం నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ గురువారం తొండంగి మండలంలోని ఎ.కొత్తపల్లి, శృంగవృక్షం, తొండంగి గ్రామాల్లోని ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు (ఏఎంసీయూ)ను సందర్శించారు. అదే విధంగా తుని మండలంలోని రేఖవానిపాలెంలో మిల్క్ చిల్లింగ్ సెంటర్‌ను (ఎంసీసీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ తొలిదశలో తుని, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి, తొండంగి, గొల్లప్రోలు, ఉప్పాడ కొత్తపల్లి, పిఠాపురం మండలాల్లోని 96 గ్రామాల్లో గుర్తించిన 2,684 మంది మహిళా రైతుల నుంచి పాల సేకరణ ప్రారంభమైనట్లు తెలిపారు. రైతులు ఉదయం 6.40 గంటల నుంచి పాలను అమూల్ కేంద్రాలకు పోసినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలోనూ రోజుకు కనీసం 160 లీటర్ల పాలు సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్.. ప్రమోటర్లకు, సెక్రటరీలకు సూచించారు. గతంలోని పాలు పోసిన కేంద్రాలతో పోల్చితే అమూల్ కేంద్రాల్లో ఫ్యాట్, ఎస్ఎన్ఎఫ్ శాతం ఎక్కువగా చూపిస్తోందని.. దీంతో రాబడి పెరగనుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, పశు సంవర్ధక, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష" ద్వారా శత శాతం సంక్షేమ ఫలాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో విశాఖ దక్షిణ నియోజకవర్గం లో 14వార్డ్ లలో నెలరోజుల పాటు 65 క్యాంప్స్ నిర్వహించి 66,327కుటుంబాలను సందర్శించి 21,131 సర్టిఫికెట్స్ లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి.

ఈ జగనన్న సురక్ష ద్వారా అధికారులను, నాయకులను ప్రజలకు చేరువ చేసి అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించినందుకు గౌరవ సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి.

కొన్ని కారణాలు చేత సంక్షేమం అందని అర్హులకు జగనన్న సురక్ష కార్యక్రమం కొండంత అండగా నిలిచి లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 15,004 సచివాలయాల ద్వారా 1 కోటి 46 లక్షల 27 వేల 905లి కుటుంబాలను సందర్శించి 93,57,707 సమస్యలు పరిష్కారం లభించందని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష అనే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు ప్రజలకు ఏదైతే వాగ్దానాలు మ్యానిఫెస్టోలో పొందుపరిచారో అందులో సుమారు 98.3% హామీలను కులాలు చూడకుండా, మతాలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా అభిరిక పార్టీలు కూడా చూడకుండా లంచాలకు తావు లేకుండా ప్రజలకు అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే చెందిందని, మిగిలినవి సమస్యలు కూడా పరిశీలించి పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎలాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో వాలంటీర్లు వాటిని సమేదు చేసుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలకు నెల రోజుల్లోపే పరిష్కార మార్గం చూపడం జరుగుతుంది అని, అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలి వినూత్న పాలన ఆలోచన విధానంలో ఎటువంటి రుసుము లేకుండా పూర్తి ఉచితంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాటు హర్షించదగ్గ విషయం అని, దీని వలన ప్రతీ ఒక్కరికీ నేరుగా అక్కడికక్కడే సత్వర పరిష్కారం జరుగిందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే సంబంధిత వాలంటీర్ల ద్వారా వాటిని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించడం కూడా జరిగిందని, ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గారి ఆలోచన హర్షించదగ్గ విషయం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు SKML చైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు విల్లూరి భాస్కర రావు, కోమారు అప్పలరత్నం, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, కోడిగుడ్ల శ్రీధర్, మాసిపోగు రాజు, వార్డ్ ప్రెసిడెంట్స్ పీతల వాసు, అలువన కనకరెడ్డి, దశమంతుల మాణిక్యాల రావు, శంకభక్తుల సన్యాసి రావు, బాపు ఆనంద్, స్టేట్ డైరెక్టర్ లు సకలభక్తుల ప్రసాద రావు, సనవల రవీంద్ర, %జిబూ% ఇంచార్జ్ కర్రి నీలకంఠం, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, లింగం శ్రీను, బొగ్గు శ్యామ్, లండా రమణ, అడివిప్పు, చిన్ని, బోణి దేవా, ముజేబఖాన్, సుబ్రహ్మణ్యం, కోన శంకర్, బొడ్డేటి ప్రసాద్, కిషోర్, అరుగుల రాజు, సాగర్, రామరాజు, సచివాలయం కన్వీనర్ లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు

116 మందికి ఆహారాన్ని అందించిన హెల్పింగ్ హాండ్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ఫాల్గున్ కుమార్ డా. రేణుక గారి ప్రథమ పుత్రుడు ఆర్యన్ పుట్టినరోజు సందర్భంగా రోడ్డుపై నివాసం ఉంటున్న వారికి 116 మందికి ఆహారాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాము గంగ మాట్లాడుతూ 116 మంది ఆకలి తీర్చడం మంచి ఆలోచనని ఆర్యన్ మరియు వారి కుటుంబ సభ్యులను ఆ దేవుడు చల్లగా చూడాలని ఆయువ ఆరోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం పాల్గొన్న జనార్దన్, డీజే రాము మరియు సీతయ్యకి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776